ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 15-02- 2025 సంపుటి: 15 , సంచిక: 317, నిజామాబాద్ పేజీలు : 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## బలహీన వర్గాల

# లెక్క తేల్చాం!

## నేనే చివరి రెడ్డి సీఎం అయినా ఫర్వాలేదు



త్యాగానికి సిద్ధపడే ఈ లెక్కలు తేల్చినం

ఈ లెక్కల్ని తప్పుపడితే నష్టపోయేది బీసీలే

వర్గీకరణ అమలుకు చట్టం: సీఎం రేవంత్‌రెడ్డి

పేదల కోసం పని చేస్తేనే పదవులు..

ఢిల్లీ పైరవీలతో రావు: యూత్ కాంగ్రెస్‌తో సీఎం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాకలం ప్రతినిధి): ప్రభుత్వం ఈ నెల 16 నుంచి చేపట్టనున్న కులగణన సర్వేలో వివరాలు నమోదు చేయించుకోకుంటే కేసీఆర్ కుటుంబానికి సామాజిక బహిష్కరణే శిక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాలంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇళ్ల ముందు మేల్కొలుపు డప్పు కొట్టాలంటూ బీసీలకు పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేతలకు కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణలపైన అవగాహనా కార్యక్రమం జరిగింది. కులగణన సర్వేపైన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఎస్సీ వర్గీకరణపైన మంత్రి దామోదర్ రాజనర్సింహలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇంత చెప్పినా కులగణన సర్వేలో వివరాలు నమోదు చేయకుంటే కేసీఆర్, కేటీఆర్, హరీషరావులను సామాజిక బహిష్కరణ చేయాలంటూ పిలుపునిచ్చారు. అత్యంత కీలకమైన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణలపైన కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. ప్రత్యర్థి పార్టీ నాయకులు.. ప్రభుత్వం తీసుకున్న కులగణన ప్రక్రియ పైన అపోహలు సృష్టించి తప్పుల తడకన్న అభిప్రాయాన్ని కలిగించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన చేసి, బలహీన వర్గాల వారి జనాభాను లెక్క కట్టి, వారి కోటా వారికి ఇప్పించే

తరువాయి 2వ పేజీలో...

## బీసీలకు కాంగ్రెస్

# ఏం చేసింది?

## ముఖ్యమంత్రి హెూదాలో ఉండి..


## మోదీపై నోటికొచ్చినట్టు మాట్లాడతావా..? : కిషన్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాకలం ప్రతినిధి): 'సీఎం హెూదాలో ఉండి ప్రధాని మోదీపై అవాకులు, చవాకులు పేలుతారా..?' అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. ప్రధాని మోదీ బీసీనా..? కాదా..? అన్న అంశంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. రాజకీయ విమర్శలు చేసే క్రమంలో ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న విషయం మరచిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. స్వతహాగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా, దేశంలో బీసీల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న నాయకుడిగా మోదీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే.. కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. బీసీల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల జాబితాను తాను ఇస్తానని.. మరి కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పగలరా..? అని రేవంత్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ చేసిన కులగణన సర్వేను బీసీ సంఘాలే విమర్శించిన సంగతి నిజం కాదా..? అని నిలదీశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం మరో ప్రయత్నం చేశారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. 'మీ పరిశోధన పూర్తిగా విఫలమైంది. 1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మోదీ ఓబీసీ జాబితాలో ఉన్నారు. రాహుల్‌గాంధీ ఏ కులానికి చెందినవారు..? ఆయన మతం ఏంటి..? రాహుల్ తాత ఫిరోజ్ జహంగీర్ గాంధీ. హిందూ సంప్రదాయంలో కులం తండ్రి ద్వారా వస్తుంది. ఎవరు చట్టపరంగా మతం మార్చుకున్నారో అనే చర్చ చేయాలనుకుంటే ముఖ్యమంత్రి.. 10 జన్‌పథ్ నుంచి ప్రారంభించాలి' అని సంజయ్ స్పష్టం చేశారు. మోదీపై విమర్శలు చేస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లుగా ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రం ఏం చేసింది అంటూ అందరూ మాట్లాడుతున్నారని.. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే ఈ పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.కేంద్రం ఇచ్చిన నిధులపై హరీశ్ రావు, కేటీఆర్ చర్చకు సిద్ధమా అంటూ కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా కందిలో పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రామచంద్రపురంలోనూ ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించారు.

# మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు ఊరట!

- షరతులతో కూడిన బెయిలిచ్చిన నాంపల్లి కోర్టు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ2గా ఉన్న ప్రణీత్‌రావు



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ2గా ఉన్న మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుకు నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. మూడు రోజులుగా ఆయన బెయిలు పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా శుక్రవారం కోర్టు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. రూ.లక్ష డిపాజిట్‌తో పాటు ఇద్దరి పూచీకత్తులను సమర్పించాలంటూ ఒకటో అదనపు జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ ఆదేశాలు జారీ చేశారు. పాస్‌పోర్టును కోర్టులో సమర్పించాలని, ప్రతి సోమవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బెయిల్ షరతులను అతిక్రమించినట్లు తెలిస్తే వెంటనే రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కేసులో ప్రణీత్‌రావు రిమాండ్ ఖైదీగా 11 నెలలుగా జైల్లో ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్‌రావు, ఐన్యూస్ యజమాని శ్రవణ్‌రావుపై నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నందున వారిద్దరూ పరారీలో ఉన్నట్లుగా ప్రకటించాలని పోలీసులు పిటిషన్ వేశారు. వీరిద్దరూ కావాలనే తప్పించుకు తిరుగుతున్నారంటూ నాంపల్లిలోని 14వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## వర్గీకరణ ఎవరికీ

# వ్యతిరేకం కాదు



- ఎస్సీ రిజర్వేషన్లపై ఎలాంటి అనుమానాల్లేవు
- విపక్షాల ఆరోపణలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలి
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో మంత్రి దామోదర

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాకలం ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ ఏ ఒక్క కులానికి, మతానికి వ్యతిరేకం కాదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రిజర్వేషన్ల కేటాయింపు 2011 జనాభా లెక్కల ప్రకారం చేశామని, ఎస్సీ రిజర్వేషన్లపై ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్(పీపీపీ) ద్వారా కాంగ్రెస్ ముఖ్య నాయకులకు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంట వ్యవధిలోనే శాసనసభలో ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుదీర్ఘకాలం పోరాటం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ వర్గీకరణపై చిత్తశుద్ధితో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి సీనియర్ న్యాయవాదులతో కేసును వాదించామని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయం చేయడానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కాగా, ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తూ 57 ఎంబీఎస్సీ కులాల ఐక్యవేదిక ప్రతినిధులు మంత్రి దామోదరను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్

- దీపా దాస్‌మున్షీ స్థానంలో నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. దాదాపు ఏడాదిపాటు ఇన్‌చార్జిగా వ్యవహరించిన దీపా దాస్‌మున్షీ స్థానంలో మీనాక్షి బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే, కాంగ్రెస్ భాగస్వామ్యంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్న జార్ఖండ్‌కు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొప్పుల రాజుకు అధిష్ఠానం

తరువాయి 2వ పేజీలో...

## డిఫాల్టర్లకు కోట్లు ఇస్తున్నారు..

# రైతులకు రుణాలివ్వరా?

## అన్నదాతలు సకాలంలో చెల్లించకపోతే ప్రహరీ గేట్లు ఊడదీసుకొని పోతారా?

### ఇదెక్కడి విధానం?: మంత్రి తుమ్మల

### రైతులకు నాబార్డ్ విరివిగా రుణాలు ఇవ్వాలి: భట్టి



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాకలం ప్రతినిధి): రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. అప్పులు చెల్లించని డిఫాల్టర్లకు బ్యాంకులు కోట్లలో రుణాలు ఇస్తున్నారని, రైతులు సకాలంలో రుణాలు చెల్లించకపోతే ఇంటి ప్రహరీ గేట్లను ఊడదీసుకొని పోతున్నారని.. ఇదెక్కడి విధానం? అని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాబార్డు రాష్ట్ర రుణ ప్రణాళిక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాబార్డు సీజీఎం ఉదయ భాస్కర్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడారు. రైతులకు రుణాలివ్వడంలో మానవీయ

తరువాయి 2వ పేజీలో...

# ఇసుక అక్రమ రవాణాపై హైడ్రా యాక్షన్

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో లారీల తనిఖీలు
- టీజీఎండీసీ సహకారంతో ఆన్‌లైన్‌లో ఈ-ట్రాన్సిట్ పాస్‌ల పరిశీలన



హైదరాబాద్ ఫిబ్రవరి 14 : ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం నుంచే ఇసుక లారీల తనిఖీని మొదలుపెట్టింది. హయత్‌నగర్, హస్తినాపురం, ఘట్‌కేసర్, శామిర్‌పేట ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో ఈ తనిఖీలు జరిగాయి. లారీ డ్రైవర్లు చూపించే పత్రాలు(మినరల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ ఇచ్చే ఈ-ట్రాన్సిట్ పాస్)తనిఖీతో సరిపెట్టకుండా ఆన్‌లైన్‌లోనూ ఆయా రికార్డుల పరిశీలనపై దృష్టి పెట్టింది. ఇసుక సక్రమంగా తరలిస్తున్నారా ? అక్రమంగా తరలిస్తున్నారా ? అనేది కచ్చితంగా కనిపెడుతోంది. నిజానికి, గురువారం డ్రైవర్లు చూపించిన కాగితాలను మాత్రమే హైడ్రా సిబ్బంది తనిఖీ చేశారు. అయితే, నకిలీ ఈ-ట్రాన్సిట్ పాస్‌ల వినియోగంపై ఉన్న ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా.. మినరల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్(టీజీఎండీసీ) సహకారం తీసుకుంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ విజ్ఞప్తి మేరకు.. హైడ్రా సిబ్బందికి టీజీఎండీసీ లాగిన్‌ను హైడ్రాకు ఇచ్చింది. దీంతో డ్రైవర్లు చూపించే ఈ-ట్రాన్సిట్ పాస్‌లను శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లోనూ తనిఖీ చేయడం మొదలుపెట్టారు. మరోపక్క, పాస్ తీసుకున్న లారీ నెంబర్‌ను ఇతర వాహనాలకు వినియోగిస్తున్నట్టు గతంలో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో వాహనాల వివరాలు పరిశీలనపైనా హైడ్రా దృష్టి పెట్టింది. ఈ విషయంలో రవాణా శాఖ సహకారం తీసుకోవాలని నిర్ణయించింది. రవాణా శాఖ కూడా ముందుకొస్తే.. వాహనం నెంబర్, చాసిస్ నెంబర్(ఇంజన్)తో పాస్ తీసుకున్న వాహనంలోనే ఇసుకను తరలిస్తున్నారా ? లేదా ? అనేది ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించి గుర్తించనున్నారు. ఇదికాక, వే బ్రిడ్జిల వద్ద తూకం వేయించి పరిమితి ప్రకారమే ఇసుకను తరలిస్తున్నారా ? అనేది కూడా తనిఖీ చేస్తున్నారు.

# బలహీన వర్గాల లెక్క తేల్చాం!

మొదటి పేజీ తరువాయి...

బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందంటూ రాహుల్ గాంధీ మాట ఇచ్చారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ మాటను నిలబెట్టే బాధ్యతను తీసుకున్న తాము.. నిర్థిష్టమైన ప్రణాళికతో కులగణన ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ప్రతి 150 ఇండ్లను ఒక యూనిట్ గా తీసుకొని, ఎన్యుమరేటర్లను నియమించి సంపూర్ణ సమాచారాన్ని సేకరించామని చెప్పారు. సర్వే మనమే రాసుకున్నమంటూ కేసీఆర్ లాంటి వారు మాట్లాడతారని ముందే ఊహించి, మాన్యువల్ డాక్యుమెంట్లలో ఇంటి యజమాని, ఎన్‌రోలర్, సూపర్ వైజర్లతో సంతకాలూ పెట్టించామన్నారు.

**బలహీన వర్గాల లెక్క తేల్చాం!**

బలహీన వర్గాలను ఏబీసీడీఈ కేటగిరీలుగా చేసి.. విడివిడిగా ఎంత మంది ఉన్నారని లెక్క తేలిస్తే.. 56.33 శాతం మంది ఉన్నారని లెక్క తేలిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. "మైనార్టీల లెక్క ఎట్ల తీస్తరని కొందరు అంటున్నారు. బీసీ ఈ కోటా కింద 4 శాతం రిజర్వేషన్లు పొందుతున్న మైనార్టీల లెక్క తీయక తప్పదు" అని సీఎం చెప్పారు. చెట్ల మీద విస్తర్లు కుట్టినట్లుగా 12 గంటల్లో సమగ్ర కుటుంబ సర్వే చేసిన కేసీఆర్ కాకిలెక్కలు అందించారన్నారు. ఎస్సీ ఉప కులాలు ఉన్నదే 59 అయితే సమగ్ర కుటుంబ సర్వేలో 82 ఉపకులాలు ఉన్నట్లుగా తేల్చారని రేవంత్ ప్రస్తావించారు. కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశరావులు పాల్గొని వివరాలు ఇచ్చిన తర్వాత లెక్కల గురించి మాట్లాడాలని స్పష్టం చేశారు. సర్వేలోపాల్గొనని కేసీఆర్‌కు తెలంగాణ సమాజంలో జీవించే హక్కే లేదన్నారు. వివరాలు ఇవ్వకుండా జన జీవన స్రవంతిలో లేని 16 లక్షల పైచిలుకు జనాభాలో కేసీఆర్, కేటీఆర్, హరీశరావు, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి వంటి గ్యాంబ్లర్స్ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. సర్వేలో పాల్గొనని వారిలో కొందరు విధిలేక, ఆ సమయానికి లేక ఇవ్వక పోవచ్చునని, కేసీర్ లాంటి వారు తెలిసీ.. కావాలనే ఆ లెక్కల్లోకి రాలేదని ఆరోపించారు. "పోయిన మంత్రివర్గంలో కె.చంద్రశేఖర్‌రావు, కేటీ రామారావు, హరీశ్‌రావు, దయాకర్‌రావు, వినోద్‌రావు ఆ రావు.. ఈ రావు.. ఇంతమంది ఎట్ల వచ్చినరంటూ ఇప్పుడు బీసీలు నిలదీస్తరనే భయంతోనే లెక్కల్ని గందరగోళం చేసి గంగలో కలపాలని కుట్ర చేస్తున్నరు. లెక్క తేలితే వాళ్లింట్లో వార్డు మెంబర్ తప్ప ఏ పదవీ రాదు" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**లెక్క తప్పంటే మళ్లా మొదటికి వస్తది..** స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత ఏ కులాల వారు ఎంతున్నరన్న లెక్కను కాంగ్రెస్ ప్రభుత్వం తేలిస్తే అర్థం చేసుకోకుండా ఈ లెక్కను కొందరు బీసీలు తప్పు పడుతున్నారని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లెక్క తప్పంటే వ్యవహారం మళ్లీ మొదటికి వస్తదని హెచ్చరించారు. కొందరు తెలియకుండానే కేసీఆర్ కుట్రకు సహకారం అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. సర్వేలో సేకరించిన 8 పేజీల వివరాలు.. సర్వేలో పాల్గొన్న కుటుంబాలు సంతకం చేసి ఇచ్చినవేనని వివరించారు. సర్వేలో లెక్కలు చెప్పని 3.1 శాతం మంది.. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జన జీవన స్రవంతిలో కలవాలని, వీరూ లెక్కల్లోకి వస్తే బీసీ, ఎస్సీ, మైనార్టీల శాతం పెరగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

**నేనే ఆఖరి రెడ్డి సీఎం అయినా ఫర్వాలేదు...** "రేవంత్‌రెడ్డే ఆఖరి రెడ్డి సీఎం అంటూ ఒకాయన మాట్లాడారు. నేను ఆఖరి రెడ్డి సీఎం అయినా ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా, సీఎంగా కులగణన సర్వే బాధ్యత తీసుకున్న. త్యాగానికి సిద్దమయ్యే ఈ లెక్కలను పక్కాగా చేయించిన. ఈ లెక్కల్లో తప్పే చేయాలనుకుంటే మా రెడ్డీలను 5 శాతం లోపు.. బీసీలను 50 శాతం పైన ఎందుకు చూపుతా?" అని రేవంత్ ప్రశ్నించారు. నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టడమే ధర్మం అనుకుని ప్రతి మనిషి సమాచారం పక్కాగా సేకరించామన్నారు. పార్టీ సిద్దాంతాలు, నాయకుని ఆదేశాలు పాటించాము కాబట్టే ఈ రోజున ఇక్కడికి రాగలిగానని చెప్పారు. దేశంలో ఏ నాయకుడైనా చేశాడా? అన్నది ఆలోచన చేయాలన్నారు.

**మోదీ.. కన్వర్టెడ్ బీసీ**

ప్రధాని మోదీ పుట్టుకతోబీసీ కాదని, చట్టపరంగా బీసీగా మారారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మోదీ పుట్టుకతో ఉన్నత కులానికి చెందిన వారని, 2001లో ముఖ్యమంత్రి అయ్యాక తన కులాన్ని బీసీలోకి చేర్చుకున్నారని చెప్పారు. మోదీ సర్టిఫికెట్లో బీసీ ఉండొచ్చునేమో కానీ.. ఆయన మనస్తత్వం మాత్రం బీసీలకు వ్యతిరేకమన్నారు. మోదీ నిజంగా బీసీ అయితే 2021లో జనగణన ఎందుకు చేయలేదని, ఆ లెక్కల్లో బీసీ కులాల లెక్క ఎందుకు తేల్చలేదని ప్రశ్నించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణననూ పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలను నష్ట పరచాలని ఒక పక్కన మోదీ, ఇంకో పక్కన కేడీలు కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ కులగణన లెక్కలు చూపి.. రాహుల్‌గాంధీ మోదీ మెడలు వంచుతారనే భయంతో ఈ లెక్కలను కోల్డ్ స్టోరేజీలో పెట్టించాలనే కుట్రలు బీజేపీ చేస్తున్నదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కులగణన లెక్కలను తప్పు పడితే నష్ట పోయేది బీసీలేనన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతంగా ఉందంటూ ప్రభుత్వం అధికారికంగా తేల్చిన నేపథ్యంలో రిజర్వేషన్ పెంపునకు చట్టాన్ని సవరించాల్సిన ఒత్తిడి కేంద్రంపైన ఉంటుందని వివరించారు.

**ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని చేయబోతున్నాం..** ఎస్సీ వర్గీకరణ చట్టాన్నీ చేయబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఎస్సీ కులాలను తాము వర్గీకరిస్తే దాన్ని కూడా తప్పు పట్టాలని చూస్తున్నారన్నారు. ఏ పార్టీ కూడా చేయని సాహసోపేత కార్యక్రమాలను తమ మంత్రి వర్గం చేస్తోందని చెప్పారు.

**కార్యకర్తలకు అనుకున్నంత న్యాయం చేయలేక పోయాం: మహేషగౌడ్**

కార్యకర్తల కృషితో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ అన్నారు. అయితే అనుకున్న స్థాయిలో న్యాయం జరగేలేదని చెప్పి వారు ప్రభుత్వంపై కొంత అలిగినట్లున్నారని వ్యాఖ్యానించారు. అందుకే ప్రభుత్వ పరంగా అభివృద్ధి కార్యక్రమాలు ఎంత చేసినా అనుకున్న స్థాయిలో సానుకూలత కనిపించడం లేదన్నారు. కులగణన వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను కార్యకర్తలు తీసుకోవాలన్నారు. కులగణన సర్వేలో వివరాలు ఇచ్చి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ కేసీఆర్, కేటీఆర్‌లకు డిప్యూటీ సీఎం భట్టి సూచించారు.

## డిఫాల్టర్లకు కోట్లు ఇస్తున్నారు..

# రైతులకు రుణాలివ్వరా?

మొదటి పేజీ తరువాయి...

కోణంలో వ్యవహరించాలని, వారికి విరివిగా రుణాలివ్వాలని బ్యాంకర్లకు సూచించారు. కోతుల మందలు పంటలపై విరుచుకుపడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కోతుల బెడద తప్పేందుకు సోలార్ ఫెన్సింగ్ విధానం మేలు అని.. ఇందుకు రుణాలిచ్చేందుకు బ్యాంకర్లు ముందుకురావాలన్నారు. అనంతరం భట్టి మాట్లాడారు. రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. రాష్ట్రంలో మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు ఎక్కువగా సాగవుతాయని, వీటి కోసం కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసుకునేందుకు హైదరాబాద్ శివారు గ్రామాల్లో పూలసాగును ప్రోత్సహించేందుకు రుణం అందించాలని నాబార్డుకు సూచించారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ఉన్నాయని, వీటన్నింటినీ సౌర విద్యుత్తు పంపుసెట్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, వీటికి నాబార్డు రుణాలు అందించాలని సూచించారు.

**పంట రుణాలకు రూ.87వేల కోట్లు...** రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణకు రూ.3.86 లక్షల కోట్ల రుణ అవసరాలు ఉంటాయని జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) ప్రకటించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం రుణ ప్రణాళిక కన్నా 37.8 శాతం ఎక్కువ అని పేర్కొంది. ఈ మేరకు తన వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఆయా రంగాలవారీగా అందించనున్న రుణాలను నాబార్డు ప్రతినిధులు వెల్లడించారు. రుణ ప్రణాళకలో భాగంగా వ్యవసాయ రంగానికే రూ.1.63 లక్షల కోట్ల రుణ అవసరాలు ఉంటాయని, వీటిలో పంట రుణ అవసరాలకు రూ.87వేల కోట్లు అని వివరించారు. వ్యవసాయ సంబంధిత నిర్వహణ మూలధనం కింద రూ.7వేల కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాల టర్మ్ లోన్ల కింద రూ.69 వేల కోట్ల మేర రుణ అవసరాలుంటాయని తెలిపారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని నిర్ణయించామని, వీటికి రూ.2.03 లక్షల కోట్ల రుణాలు, ఇతర పారిశ్రామిక ప్రాధాన్య విభాగాలకు రూ.19 వేల కోట్ల రుణ అవసరాలు ఉంటాయని పేర్కొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల

# ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్

## - దీపా దాస్‌మున్షీ స్థానంలో నియామకం

మొదటి పేజీ తరువాయి...

బాధ్యతలు అప్పగించింది. వీరితోపాటు దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త ఇన్‌చార్జులను నియమించింది. ఇందులో త్వరలో ఎన్నికలు జరగనున్న బిహార్ సైతం ఉంది. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం రాత్రి నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. బిహార్ ఇన్‌చార్జిగా పార్టీ సీనియర్ నేత కృష్ణ అల్లవారు, హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్ ఇన్‌చార్జిగా రజనీ పాటిల్, హరియాణాకు బీకే హరిప్రసాద్, మధ్యప్రదేశ్‌కు హరీశ్ చౌదరి, తమిళనాడు, పుదుచ్చేరికి గిరీశ్ చౌడాంకర్, ఒడిసాకు అజయ్‌కుమార్ లల్లూ, మణిపూర్, త్రిపుర, సిక్కిం, నాగాలాండ్‌కు సప్తగిరి శంకర్ ఉల్కాను నియమించారు. కాగా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసకు కొత్త ఇన్‌చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్.. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. మధ్యప్రదేశకు చెందిన ఆమె కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎసయూఐ నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1999 నుంచి 2022 వరకు ఎన్ఎస యూఐ జాతీయ అధ్యక్షురాలిగా పని చేశారు. ప్రస్తుతం రాజీవ్‌గాంధీ పంచాయతీ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలిగా ఉన్నారు. 2009 నుంచి 2014 వరకు మంద్‌సౌర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా పనిచేసిన మీనాక్షి నటరాజన్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ టీమ్‌లో కీలక సభ్యురాలనే పేరుంది. మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

**ఢిల్లీ వెళ్లిన రేవంత్..**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మళ్లీ ఢిల్లీకి వచ్చారు. ఈ నెల 7, 8 తేదీల్లో ఢిల్లీకి వచ్చి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో రెండు రోజులపాటు మంతనాలు జరిపిన రేవంత్‌కు వారం తిరగకముందే మళ్లీ అధిష్ఠానం నుంచి పిలుపు వ చ్చింది. దీంతో శుక్రవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న సీఎం.. శనివారం పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కూడా కలుసుకోనున్నారు. ఇంతకుముందు రేవంత్‌తోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డిని కూడా పిలవగా.. ఈసారి సీఎం ఒక్కరినే పిలవడం గమనార్హం. గతవారం పార్టీ పెద్దలు పీసీసీ కార్యవర్గం ఎంపికపై మంతనాలు జరపడంతోపాటు కులగణనపై కూడా సమీక్ష నిర్వహించారు. మంత్రివర్గ జాబితాపై మాత్రం ఏకాభిప్రాయం లేకపోవడంతో దానిపై నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈ విషయాలను కేసీ వేణుగోపాల్ శు క్రవారం ఉదయం రాహుల్‌గాంధీకి వివరించారు. దీంతో రాహుల్ ఆదేశాల మేరకే రేవంత్‌ను మళ్లీ ఢిల్లీ పిలిపించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈసారి మంత్రివర్గ విస్తరణపై కూడా రేవంత్ అధిష్ఠానంతో మరోసారి చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకి ఘన నివాళి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

శుక్రవారం పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన వీర సైనికులకి బిజెపి నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... దాదాపు ఐదేళ్ల కిందట 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లా లేత్‌పుర (అవంతిపురా సమీపం)లో భారత సైనికులు ప్రయాణిస్తున్న రెండు వాహనాలపై పాకిస్థాన్‌కు చెందిన జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన దాదాపు 40 మంది సైనికులు ఆ దుర్ఘటనలో బలయ్యారు. జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఘాతుకం చోటుచేసుకుంది.

భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజు అని 2019 కి పూర్వం ఫిబ్రవరి 14 అంటే ప్రేమికుల రోజు ఎక్కువ మంది గుర్తుంచుకునే వారని ఈదాడి తర్వాత భారత సైనికులు అమరులైన రోజు బ్లాక్ డే గానే ప్రతి భారతీయుడు గుర్తు పెట్టుకుంటున్నారని వివరించారు. భారత దేశంలోని ప్రతి యువతి యువకుడు ఈవిధంగానే జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సచిన్, వెంకటేష్ , రాజేష్, సిద్ధు, వింగ్ కమాండర్ వైఎస్ ప్రసాద్, కిరణ్, జలపతి గౌడ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన వేణుగోపాల స్వామి జాతర



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి (జాతర) బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... వేణుగోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు.

ఈకార్యక్రమంలో వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామ వాసులు నార్లకంటి శ్యామ్ కుర్మా, కుంట వేణుముదిరాజ్, రత్నం, కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముకుంద జ్యువెలరీ వైభవవంతమైన డిజైన్లు, నాణ్యమైన బంగారు,వెండి ఆభరణాలకు పేరుగాంచిన సంస్థ

## - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

132 జీడిమెట్ల డివిజన్ పరిధి అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జ్యువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.

ఈసందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముకుంద జ్యువెలరీ తన నాణ్యతా ప్రమాణా లతో వినియో గదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విద్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

శుక్రవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని పేట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో 126- జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పూరీ కాలనీ నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘం సభ్యులు కలిసారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలు వారధిగా నిలవాలని, కాలనీలో నెలకొన్న ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి మరియు కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ వేణుయాదవ్, RGK ప్రభాకర్, కాలనీ అధ్యక్షులు అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శౌకత్ పాషా, సభ్యులు రాములు, అనిల్, అరవింద్, ప్రదీప్, సురేష్, రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాధన మానసిక వికలాంగుల సంస్థకు చేయూత

వలిగొండ ఫిబ్రవరి 14 ప్రజాకలం:మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల సంస్థలో శుక్రవారం డాక్టర్ దాసరి జ్యోతి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం తన సొంత నిధులు 5000 రూపాయలు మానసిక వికలాంగుల ఆశ్రమానికి విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ పి కృష్ణవేణి,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రాబోయే వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు
- 100 శాతం ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ వసూలు చేయాలి
- పురపాలక భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి,ఫిబ్రవరి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎల్.ఆర్.ఎస్,ట్రేడ్ లైసెన్స్ ,వివిధ మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పట్టణంలోని పురపాలక భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పురపాలక భాగంలోని ప్రతి విభాగంను కలెక్టర్ పరిశీలించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్,ట్రేడ్ లైసెన్స్ మేళాలను కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో 100 శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్స్ వసూలు పూర్తి చేయాలని అన్నారు.వార్డు అధికారులు మున్సిపల్ చట్టాల పై అవగాహన పెంచుకోవాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఓసిపి క్వారీ ని పరిశీలించిన జి.యం. లలిత్ కుమార్..



గోదావరిఖని, ఫిబ్రవరి 14: (ప్రజాకాలం ప్రతినిధి) రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున దాని ప్రత్యామ్నాయ మార్గం కోసం శుక్రవారం ఆర్జి.1 ఏరియా జిఎం లలిత్ కుమార్ మూసివేసిన మేడిపల్లి ఉపరితల గనినీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా క్వారీలో స్టోర్ అయిన నీటిని పరిశీలించారు. ఇట్టి నీటిని కాలనీలకు సరఫరా చేయుటకు అవసరమైన ప్రణాళికలు పరిశీలించారు. త్వరలో క్వారీలోని నీటిని కాలనీలకు సరఫరా చేయుటకు కావలసిన ఏర్పాట్ల ను అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్సి సివిల్ వర ప్రసాద్, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ ఉన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం) పట్టణంలోని మాల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ మాలలకు వర్గీకరణ వల్ల జరిగే నష్టం వివరాలతో పార్క్ లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మెట్ పల్లి ఆర్డీవో కు వినతి పత్రం అందించారు.అనంతరం వారి డిమాండ్లను తెలియజేస్తూ 2011 తర్వాత నుండి పెరిగిన మాల జనాభా లెక్కలు తీయకపోవడం, షమీం అత్తర్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేయకుండా వర్గీకరణ చేయడం, దళిత బంధు ఇతర ఎస్సీ కార్పొరేషన్ పథకాల వల్ల ఎవరికి ఎంత లాభం జరిగిందని, సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం ఏంపరికల్ డాటా సేకరించకుండానే వర్గీకరణ చేయడం వల్ల అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ సమగ్ర సర్వే బహిర్గతం చేయలేదని తెలిపారు.ఎస్సీ జనాభా కుల గణన చేయాలని డిమాండ్ చేస్తూ అలాగే ఎస్సీలకు పంజాబ్ తరహా 22 శాతం రిజర్వేషన్ పెంచాలని ఎస్సీ మాల కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు అధిక నష్టం జరుగుతుందని ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి బాబు, పొట్ట రాజేశ్వర్, గోరు మంతుల మారుతి, రాసమల్ల సురేశ్, కారం రాజయ్య ,సాగర్, బాల్క రాజేందర్, బురం శ్రీధర్, బక్కూరి మధు, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

# కోర్టు విధులను బహిష్కరించిన మెట్ పల్లి న్యాయవాదులు



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం) రంగారెడ్డి జిల్లా కోర్టులో ఓ హత్యాయత్నం కేసులో నేరస్తుడు రంగారెడ్డి జిల్లా మహిళా న్యాయమూర్తి పై చెప్పు విసిరిన ఘటనపై శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు. కరణ్ సింగ్ అనే నిందితుడు ఓ వ్యక్తిపై తల్వార్ తో దాడి చేసి హత్య చేసేందుకు యత్నించిన ఘటనలు రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి యావజీవ కారాగారశిక్ష విధించడం జరిగిందని తెలిపారు. మరో హత్య కేసులో పోలీసులు జైల్లో ఉన్నటువంటి కరణ్ సింగ్ నిందితున్ని కోర్టులో హాజరుపరచగా అకస్మాత్తుగా చెప్పు విసురగా ఆ చెప్పు జడ్జికి తగలకుండా పక్కనే పడిపోయిందని, వెంటనే నిందితుడు కోపంతో నాకే యావ జీవ కారాగార శిక్ష వేస్తారా అంటూ దుర్భాషలాడం మొదలుపెట్టాడన్నారు. దాంతో మరో కేసులో మూడవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట నిందితున్ని హాజరు పరచగా అతను అక్కడ న్యాయవాదులను కూడా దూషించడం జరిగిందని పేర్కొన్నారు. కరణ్ సింగ్ పై వెంటనే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కోర్టు విధులను బహిష్కరించినట్లు తెలంగాణ ఫెడరేషన్ న్యాయవాదుల సంఘం అధికార ప్రతినిధి పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు కే శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ మహమ్మద్, ఉజ్జల శ్రీనివాస్, యుద్ధ వీర్, అలాల సత్యనారాయణ, భానుమూర్తి, మధుసూదన్ రెడ్డి, శేఖర్, జగన్, సుధాకర్, గంగాధర్, రాజారెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్, రామ్ రెడ్డి, ప్రవీణ్, సుదర్శన్, నర్సా గౌడ్, అశోక్, మహిళా న్యాయవాదులు స్రవంతి, మానస, కావేరి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు

# టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత


## -కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు

పెద్దపల్లి,ఫిబ్రవరి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) టీబీ రహిత సమాజం నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు గాను కేవలం 9 జిల్లాలలో నిక్షయ్ శిబిర్ 100 రోజుల పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గోపాల్ రావు పేట ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ ని శుక్రవారం కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు సందర్శించారు.జిల్లాలో జరుగుతున్న శిబిరాలలో వైద్య సిబ్బంది అందిస్తున్న అవగాహన తోపాటు క్షయ నివారణ సేవలను అభినందించారు.టీబీ నియంత్రణ,నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం సిబ్బందికి పలు మెరుగైన సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుదీప్,డీ.పీ.పీ.ఎం కె.ప్రభాకర్,క్షయ చికిత్స పర్యవేక్షకులు డి.తిరుపతి, ఎంఎల్ హెచ్పీ డాక్టర్ గౌతమ్,హెచ్ ఈఓ నరసింహారెడ్డి,పీహెచ్ఎన్ విజయ లలిత,ఏఎన్ఎం మనెమ్మ,ప్రినాలిని, ఆశాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సరీని పరిశీలించిన కమిషనర్

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం)వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ రేగుంటలోని నర్సరీని పరిశీలించారు. వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించి ఆ మొక్కలకు వాటర్ పట్టడాన్ని పరిశీలించారు. వచ్చే ఎండాకాలం దృశ్య మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నర్సరీలో ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్,ముజీబ్, అనిల్, నిజాం, అశోక్, నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం) మండలం ఆత్మకూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో తులతూగాలని ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ మల్లికార్జున స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు అల్లూరి మహేందర్ రెడ్డి, జెట్టి లింగం, రాజోజి భూమయ్య, పిడుగు తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# యువత క్రీడల పట్ల మక్కువను పెంచుకోవాలి

## - మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పోనకంటి వెంకట్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 14 (ప్రజా కలం ప్రతినిధి)

యువత చెడుదారులకు వైపు వెళ్లకుండా క్రీడల పట్ల మక్కువను పెంచుకోవాలని ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్ అన్నారు. వర్ష కొండ గ్రామానికి చెందిన తూటికూర ప్రశాంత్, జయంత్ నరేష్ పవన్ మండల టీం నుండి బిపిఎల్ మ్యాచ్ ఆడడానికి అర్హతను సాధించారు. కాగా వారి కోరిక మేరకు సొంత డబ్బులతో వెంకట్ బ్యాటును సామాగ్రిని యువకులకు ఆయన అందజేశారు. ఆయనతోపాటు తుమ్మల సామెల్, దోస భూమేశ్వర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కారు వివక్షత

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం - బీజేపీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్





పెద్దపల్లి,ఫిబ్రవరి 14: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)


ఆచరణ సాధ్యంకానీ హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ధ్వజమెత్తారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సిరి ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోనుందని ధీమా వ్యక్తం చేశారు. మూడు నియోజకవర్గాల్లోని ఉపాధ్యాయ,పట్టభద్రుల ఓటర్లు బీజేపీ అభ్యర్థులకు ఏకగ్రీవంగా ఓట్లు వేయడానికి సిద్దంగా ఉన్నార న్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమురయ్య,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయ బావుటా ఎగురవేయ బోతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కారు వివక్ష కొనసాగుతు న్నదన్న ఆయన ఉద్యోగులు ఏమి పాపం చేశారని జీతాలు ఇవ్వకుండా, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం పదవి విరమణ పొందిన ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించలేని దురావస్థలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూరుకుపోయిందని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పక్షాన కేవలం బీజేపీ కార్యకర్తలు మాత్రమే ఉద్యమా లు చేపట్టారని,అది గిట్టని కాంగ్రెస్ సర్కారు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపిందని గుర్తు చేశారు.మార్పుకోసం కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత సర్వనాశనం చేశారే తప్పితే లాభం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనకు కాంగ్రెస్ పరిపాలనకు పెద్దగా తేడా లేదని శంకర్ ఆరోపించారు.

14నెలల క్రితం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల సంగతేంటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీశారు.ప్రభుత్వ అసమర్థతను వెల్లడించే అవకాశం ఎన్నికల రూపంలో వచ్చిందని, జిల్లాలోని ఉద్యోగులు,పట్టభద్రులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ చైతన్యంగా ఆలోచించి ప్రజల పక్షాన నిలుస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

**గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బీజేపీ అసెంబ్లీ డిప్యూటి ఫ్లోర్ లీడర్,అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం కోసం పాటు పడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయె స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంకావాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జీ అల్లాపురి శ్రీనివాస్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జీ సురభి నవీన్ రావు,రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,నాయకులు కందుల సంధ్యరాణి,కోమల్ల ఆంజనేయులు ,ఆరుముళ్ళ పోషం,సిలారపు పర్వతాలు, పల్లె సదానందం,పర్శ సమ్మయ్య, శిలివేరు ఓదెలు,వెళ్ళంపల్లి శ్రీనివాస రావు,అక్కెపల్లి క్రాంతి కుమార్,బెజ్జంకి దిలీప్ కుమార్,జంగ చక్రధర్ రెడ్డి,రాజం కొమురయ్య, శివంగారి సతీష్,పెంజర్ల రాకేష్,అమరగాని ప్రదీప్ కుమార్,మొలుగూరి రాజవీరు,మోర మనోహర్,ఎండి ఫహీం,పెంద్యాల కుమార్,భూషనవేణ శ్రీనివాస్ గౌడ్,ఉప్పు కిరణ్,కాసనగొట్టు విజయ్,పెంద్యాల కరుణాకర్,రెడపాక క్రిష్ణ,కందుల శ్రీనివాస్,వేల్పుల రమేష్, గాదాసి సతీష్,బండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువలు గుర్తుతెలియని మృతదేహం లభ్యం..



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 14 ప్రజా కలం ప్రతినిధి ) పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన రాజేశ్వర రావు పేట గ్రామ శివారులో గల వరద కాలువలో పంప్ హౌస్ వద్ద గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై అనిల్ తెలిపారు. మృతదేహం వయసు దాదాపు 50 సంవత్సరాలు లేత వంకాయ రంగు చొక్కా, నలుపు రంగు పాయింటు ధరించి కొంత తెలుపు రంగు గడ్డం ముఖం నలుపు రంగు ఎత్తు అందాల 5.6 ఆనవాళ్ళతో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఆడేపు పాండు

సుల్తానాబాద్,ఫిబ్రవరి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన



ఆడెపు పాండు ను బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఆడెపు పాండు మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెనుకబడిన వర్గాల కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేరరాజకీయాలపై సుప్రీం కొరడా

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదే సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రైయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే. ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల సవాల్ గా పరిణమించిందని పిటీషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయంటున్నారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ స్పెషల్ గా గైడ్ లైన్స్ జారీ చేయవచ్చన్నారు అమికస్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తేలుతున్న విషయం.ప్రజాప్రతినిధులప్రజా ప్రతినిధులపై కేసులను వేగంగా పరిష్కరించే విషయాన్ని హైకోర్టులే పర్యవేక్షించాలని 2023లో నాటి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నిర్దేశించింది. ఆ కారణంతో ఆ అంశాన్ని తమ ద్విసభ్య బెంచ్ రీ-ఓపెన్ చేయడం సరైంది కాదని, దీన్ని విస్తృత ధర్మాసనానికి అప్పజెప్పాల్సిందిగా సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు నివేదించాలని సుప్రీం న్యాయమూర్తులు నిర్ణయించారు. నిజానికి ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పెండింగ్ లో పడడానికి చాలా కారణాలుంటున్నాయి.లోక్‌సభకు తాజాగా ఎన్నికైన 543 మందిలో 46 శాతం అంటే 251 మంది నేరచరితులు ఉన్నారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ ఏడీఆర్ రిపోర్ట్ ఇచ్చింది. ఈ 251 మందిలో 27 మంది ఆల్రెడీ దోషులుగా తేలారు. నేర చరితులు ఇంత భారీ సంఖ్యలో లోక్ సభకు ఎన్నికవడం ఇదే మొదటిసారి అని ఏడీఆర్ చెబుతోంది. అందుకే ఈ సబ్జెక్ట్ హాట్ టాపిక్ గా మారుతోంది. 2014 ఎన్నికల్లో 34 శాతం అంటే 185 మంది, 2009లో 30 శాతం అంటే 162 మంది, 2004లో 23 శాతం అంటే 125 మంది క్రిమినల్ కేసులున్న వారు లోక్‌సభకు ఎన్నికైనట్లు ఏడీఆర్ ఇప్పటికే రిపోర్ట్ ఇచ్చింది. సో ఒక ఫ్రేమ్ వర్క్ రావాల్సిన అవసరమైతే కనిపిస్తోంది. మిగతా పనులు వేరు.. చట్టాలు చేసే చట్టసభలు వేరు. అక్కడ చట్టాలను ఉల్లంఘించే వారు ఉంటే సమస్యలు పెరుగుతాయన్నది ప్రజాస్వామిక వాదుల ఆందోళన. మరి ఈ విషయంలో కేంద్రం, ఎన్నికల సంఘం, అత్యున్నత న్యాయస్థానం ఎలా ముందుకు వెళ్తాయి.. విచారణ ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. పోటీ చేసే విషయంలో ఎలాంటి కొత్త రూల్స్ వస్తాయన్నది తేలాల్సి ఉంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నాలుగు రోజుల జైలు శిక్ష

గొల్లపెల్లి ఫిబ్రవరి 14 ప్రజాకలం ప్రతినిధి డ్రంక్ డ్రైవ్ కేసులో గత సంవత్సరం 28-12-2024 రోజున గొల్లపల్లి పోలీస్ లు చిల్వకోడూరు గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. ఆ టెస్ట్ లో550 ఎం.జి 120 ఎం ఎల్ రీడింగ్ రావడంతో శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కరుణాకర్ నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు ఎవరైనా మద్యం తాగి వాహనాన్ని నడిపినట్లు అయితే చట్టరీత్యా వారి పై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు

ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
శనివారం, ఫిబ్రవరి 15, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి


## వీర జవాన్ దివస్ అనేది

# జవాన్ల త్యాగానికి చిహ్నం

### - బజరంగదల్ నగర సంయోజక్ బొలవేణి మణిదీప్



పెద్దపల్లి,ఫిబ్రవరి 14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

వీర జవాన్ దివస్ అనేది దేశభక్తికి, జవాన్ల త్యాగానికి చిహ్నం అని బజరంగదల్ నగర సంయోజక్ బొలవేణి మణిదీప్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో మరణించిన జవాన్లకు గుర్తుగా వీర జవాన్ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జండా చౌరస్తావద్ద నిర్వహించి వీర జవాన్ల త్యాగాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బజరంగదల్ నగర సంయోజక్ బొలవేణి మణిదీప్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14 అంటే పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్‌గా నిర్వహించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రేమికుల రోజున బ్యాన్ వాలెంటెన్స్ డే-ప్రమోట్ వీర జవాన్ దివస్ అంటూ నినాదాన్ని వీహెచ్‌పీ,బజరంగ్ దళ్ ప్రజల్లోకి తీసుకెళ్తుందన్నారు.నిజమైన ప్రేమకు తాము వ్యతిరేకులం కాదన్నారు.ఉగ్రవాదుల దొంగదెబ్బకు అసువులుబాసిన 40మంది సైనికుల త్యాగం నేటి యువతకు గుర్తు లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశాన్ని ప్రేమించలేని వాడు దేనిని ప్రేమించలేడన్న ఆయన, దేశంబాగుంటేనే సాటి మనుషుల పట్ల ప్రేమను పంచడం సాధ్యం అవుతుందన్న విషయాన్ని యువత గ్రహించాలని పిలుపునిచ్చారు.టెర్రరిస్టులకు మద్దతుగా నిలిచే దేశద్రోహుల కు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. దేశంకోసం అమరులైన వీరుల బలిదానాలను వృధా కానివ్వమని, భరతమాత సేవలో సదా బజరంగదళ్ కార్యకర్తలు కార్యోన్ముఖులై ముందుకు సాగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు విజయ్,సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి,చందు,రమేష్, రవితేజ,సిద్ధు,వంశీ, మణీ,మనోజ్,శివ,సన్నీ,మహేష్,అవినాష్, టిల్లు,రాకేష్, అభినయ్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి





### - అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,ఫిబ్రవరి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఉపాధ్యాయ,పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలు మన పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని,ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయుల కోసం 14 పోలింగ్ కేంద్రాలు,పట్టభద్రుల కోసం 36 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని,నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు.నామినేషన్లు ఉపసంహరణ ముగిసిన తర్వాత ఉపాధ్యాయ పోటీలో 19 మంది అభ్యర్థులు, పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని,వీటికి సంబంధించి బ్యాలెట్ పేపర్లు అవసరమైన మేర మనకు అందుబాటులోకి వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులకు అవసరమైన మొదటి దశ శిక్షణ అందించామని,శిక్షణకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని,రెండవ దశ శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటర్ల జాబితా ప్రకారం బ్యాలెట్ బాక్స్ లో కేటాయించాలని, అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు అందుబాటులోకి పెట్టుకోవాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు విధులు నిర్వహించే రెవెన్యూ,పోలీసు,ఇతర శాఖ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరు డబ్బు మద్యం,ఆభరణాలు,ఎలక్ట్రానిక్ పరికరాలు,గ్రైండర్లు,ఇస్త్రీ పెట్టెలు,ఇతర పరికరాల పంపిణీ చేయకుండా గట్టి నిఘా పెట్టాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లను కేటాయించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. పెద్దపల్లి అమర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్,డిస్ట్రిబ్యూషన్ సెంటర్,రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని,అక్కడ అవసరమైన టేబుల్స్,సిబ్బంది భోజనం,పబ్లిక్ అడ్రస్ సిస్టం,కుర్చీలు,టెంట్,త్రాగు నీరు ఇతర వసతులను రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం సంబంధించి బృందానికి పూర్తిస్థాయి ఎన్నికల సామాగ్రి అప్పగించాలని, ముందుగానే చెక్ లిస్ట్ తయారు చేసుకుని అవసరమైన ప్రతి ఒక్కటి అందిందో లేదో ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు.

శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రమాణాశాఖ అధికారికి సూచించారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నందని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు.పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు,12 గంటలకు,2 గంటలకు,పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు.సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని,3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు.బ్యాలెట్ బాక్స్ లో తరలింపుకు పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని తెలిపారు.ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా అటవీ అధికారి శివయ్య,కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్,రవాణా శాఖ అధికారి రంగారావు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో అవగాహన




బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 14:

జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం వారు నిర్వహిస్తున్న బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బుగ్గరాం మరియు శేకల్ల ఉన్నత పాఠశాలల్లో, చైల్డ్ హెల్ప్ లైన్ వారితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ లింగ సమానత్వం గురించి మరియు లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి,పోస్కో చట్టాల గురించి, భేటీ బచావో భేటీ పడవో గురించి వివరించడం జరిగింది. ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098,181,14567,1930,100 ల గురించి వాటి ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది, ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత,హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది, సైబర్ నేరాల గురించి,వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలి మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం అశ్విని, గౌతమి, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది మానస మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, రాజశేఖర్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్ లలో పారిశుద్ధ్య నిర్వహణ ను పరిశీలించిన నగరపాలక ఇంచార్జి కమిషనర్..



గోదావరిఖని, ఫిబ్రవరి14: (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ శుక్రవారం నగరంలోని వివిధ డివిజన్ లలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరు, వివిధ సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా పి కె రామయ్య కాలనీ లోని ఎం పి పి ఎస్ పాఠశాల సందర్శించారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఎన్ టి పి సి సంస్థ ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మించినప్పటికీ ఇంకా ప్రారంభించ లేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు కమిషనర్ దృష్టికి తీసురావడంతో సంబంధిత ఎన్ టి పి సి అధికారులతో ఫోన్ లో సంప్రదించి వెంటనే ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లోతట్టు ప్రాంతాన్ని ఫ్లైయాష్ తో నింపి చదును చేయించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు. అనంతరం మార్కండేయ కాలనీ లో నాలా ఆక్రమణకు గురయిన ప్రాంతాన్ని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన సదరు నాలా ఆక్రమణ లను తొలగించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారుల సౌకర్యార్థం వెండి%శీ%గ్ జోన్స్ ఏర్పాటు చేసి కియోస్క్ లు నిర్మించడానికి సప్తగిరి కాలనీ, గోదావరి ఖని బస్ స్టాండ్ ప్రాంతాల్లో సానుకూల ప్రదేశాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### సింగరేణి కార్మికుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన

# హామీలను అమలు చేయాలి

### - ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్, ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నను జయప్రదం చేయండి

### - ఐ. కృష్ణ, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు





గోదావరిఖని, ఫిబ్రవరి 14: (ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారంలో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ-1 డివిజన్ 2ఎ గని వద్ద సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు, 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అలాగే 20 లక్షల వడ్డీ లేని రుణం,సింగరేణి పరిరక్షణ, కొత్త భూగర్భ గనులు,కోల్ బ్లాకులు సింగరేణికి ఇవ్వాలని, వన్ టైం సెటిల్మెంట్ క్రింద మానవత దృక్పథంతో డిపెండెంట్ కార్మికుల మారు పేర్లను సవరించి వెంటనే వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, సర్ఫేస్ లో ఖాళీలను పూర్తి చేయాలని,సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహా ధర్నా లో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు ఈ నరేష్, జి మల్లేశం, ఈ రామకృష్ణ, శ్రీకాంత్, ప్రసాద్,ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య, రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి సభ్యత్వ నమోదులో పాల్గొని ఆర్థిక తోడ్పాటును అందించండి

### - కార్మికుల కు ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పిలుపు

గోదావరిఖని, ఫిబ్రవరి 14: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి యూనియన్ కు మెంబర్ షిప్ సేకరించె కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం. అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేయాలని ఆయన గని పిట్ కమిటి నాయకులకు సూచించారు. సింగరేణి లో నిరంతరం కార్మిక వర్గ సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏఐటియుసి కి కార్మిక వర్గం అధిక సంఖ్యలో యూనియన్ మెంబర్ షిప్ లో పాల్గొని ఆర్థిక తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, ఎం.డి.రియాజ్, సాయి క్రిష్ణ , అంగిడి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద యువతి వివాహానికి లైన్స్ క్లబ్ చేయూత




పెద్దపల్లి,ఫిబ్రవరి 14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తల్లితండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదింటి ఆడపడుచు వివాహానికి పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక చేయుత నందించారు.పట్టణ మున్సిపల్ పరిదిలోని చందపల్లి గ్రామానికి చెందిన సిరావేనా కోమలత వివాహానికి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు లైన్స్ క్లబ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన వారు లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో సేకరించిన రూ. 12వేల నగదును శుక్రవారం కోమలత కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్పుల రమేశ్,పాస్ట్ ప్రసిడెంట్ సాదుల వెంకటేశ్వర్లు,సీనియర్ సభ్యులు కావేటి రాజగోపాల్,మట్ట రాంరెడ్డి, కె.మహేందర్ రావు,జక్కుల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తు చర్యలు..



గోదావరిఖని, ఫిబ్రవరి 14: (ప్రజా కలం ప్రతినిధి)
నీటి ఎద్దడి సమస్య ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీహర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశాలతో రామగుండం నగర పాలక సంస్థ అధికారులు వేసవి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నారు. ప్రధానంగా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా లేని ప్రాంతాలపై దృష్టి సారించారు. శుక్రవారం ఈ మేరకు పదిహేనవ ఆర్థిక సంఘం అన్ టైడ్ గ్రాంట్స్ ఒక కోటి రూపాయలు కేటాయించగా రూ. 50.00 లక్షల అంచనా వ్యయం తో పైప్ లైన్ల నిర్మాణం, రూ 30.00 లక్షల అంచనా వ్యయంతో లీకేజీల అరెస్ట్, రూ. 20.00 లక్షల అంచనా వ్యయంతో బోర్ వెల్ మెటీరీయల్ కొనుగోలు చేసి పాడై పోయిన బోర్లను ఉపయోగంలోకి తీసుకురావడం వంటి పనులను చేపడుతున్నారు. రామగుండం పట్టణం, పి కె రామయ్య కాలనీ, సప్తగిరి కాలనీ తదితర ప్రాంతాల్లో పనులు చేపడుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

### - కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు




పెద్దపల్లి,ఫిబ్రవరి14:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
టీబీ రహిత సమాజం నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు గాను కేవలం 9 జిల్లాలలో నిక్షయ్ శిబిర్ 100 రోజుల పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గోపాల్ రావు పేట ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ ని శుక్రవారం కేంద్ర ప్రతినిది డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ విష్ణు సందర్శించారు.జిల్లాలో జరుగుతున్న శిబిరాలలో వైద్య సిబ్బంది అందిస్తున్న అవగాహన తోపాటు క్షయ నివారణ సేవలను అభినందించారు.టీబీ నియంత్రణ,నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం సిబ్బందికి పలు మెరుగైన సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుదీప్,డీ.పీ.పీ.ఎం కె.ప్రభాకర్,క్షయ చికిత్స పర్యవేక్షకులు డి.తిరుపతి, ఎంఎల్ హెచ్పీ డాక్టర్ గౌతమ్,హెచ్ ఈఓ నరసింహారెడ్డి,పీహెచ్ఎన్ విజయ లలిత,ఏఎన్ఎం మనెమ్మ,మ్రినాలిని, ఆశాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా..



మల్లాపూర్ ఫిబ్రవరి 14 ( ప్రజాకలం ప్రతినిధి)
అసలే అక్రమంగా తరలిస్తున్న ఇసుక.. అతివేగం తో ప్రయాణం. రాత్రింబవళ్లు ఇష్ట రీతిన ఇసుక తరలిస్తూ అతివేగంతో డ్రైవింగ్ చేయడంతో



ప్రజలు బాయందోళన కు గురవుతున్నారు. మితి మీరిన వేగం ప్రజలకు ప్రాణ సంకటం గా మారుతుంది. వేగంగా దూసుకొస్తున్న ఇసుక ట్రాక్టర్ లతో ఏప్పుడు ఏమవుతుందో అని ప్రజలు అభద్రతా భావం తో బిక్కు బిక్కుమంటున్నారు. గతంలో మండలం లో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటనలు మరవకముందే మండలంలోని సంగెం శ్రీరాంపూర్, ఓబులా పూర్ గ్రామ మధ్యలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్, కార్మికులు త్రిటి లో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ అదే గ్రామం నుండి మెట్ పల్లి వైపుగా ఇసుకను తరలిస్తుండగా ఓబులాపూర్ సరిహద్దు వద్ద అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడటం తో డ్రైవర్ మరియు తోటి కార్మికులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వేగంతో వాహనాన్ని నడపడం వల్లే ట్రాక్టర్ బోల్తా పడిందని స్థానికులు తెలిపిన సమాచారం. అతివేగంతో ఇసుకను తరలిస్తూ ప్రజలకు ప్రాణ సంకటనగా మారుతున్న అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా ను అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బిసిలకు అన్యాయం చేసింది కాంగ్రెస్..

**- బి.సి. లకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలి**

**- బి.సి వర్గాలకు బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయపన్ను మినహాయింపు చేయాలి**

**- ఓబీసి మంత్రిత్వశాఖ ను కేంద్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి**

**- బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ఫిబ్రవరి 14:
(ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనుగదొక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని, ఈ సర్వేలో 5న్నరశాతం బిసిల జనాభా ను తగ్గించి 22 లక్షల మంది లెనట్టుగా చేసింది రెవంత్ రెడ్డి ప్రభుత్వమని కులగణన అంతా తప్పుల తడకని, తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన బిసి కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పరిపాలనలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేసీఆర్ బిసిలకు ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేశారన్నారు. బిసి బంధు పథకం ద్వారా అర్థిక భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం మళ్లి కుల గణన చేపట్టనుందన్నారు. బి.సి లకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని బి.సి వర్గాలకు



బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయ పన్ను మినహాయింపు చేయాలని, ఓబీసి మంత్రిత్వశాఖ శాఖను కేంద్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖ ఎర్పాటు చేయాలని, కార్యనిర్వాహక న్యాయ శాఖల్లో రిజర్వేషన్ల అమలు చేయాలని, రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం చేశారు. ఈ సమావేశం లో కుమ్మరి సంఘం నాయకులు ఇజ్జగిరి భూమయ్య, మేదరి సంఘం నాయకులు రెడ్డి భాస్కర్, పిల్లి రమేష్, రజక సంఘం కనకరాజు ముదిరాజ్, సంఘం నాయకులు సదానందం, ప్రశాంత్ ముదిరాజ్, పద్మశాలి సంఘం నాయకులు గుడెల్లి రాంచెందర్, అరే కటిక కిరన్ జీ, క్రిస్టియన్ నాయకులు, దివాకర్ గౌడ సంఘం నాయకులు మహేందర్, కుర్మ సంఘం నాయకులు సారన్న, కోమురయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మందల వెంకటేష్, పోశం, పెరుక సంఘం నాయకులు దండె మల్లేష్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఎలేశ్వరం వెంకటేష్, రాజన్నల సంఘ నాయకులు జక్కుల తిరుపతి, గాండ్ల సంఘ నాయకులు ఉమాశంకర్ తో పాటు నాయకులు గోపు అయిలయ్య యాదవ్ రాజయ్య బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు, నూతి తిరుపతి, నారాయణదాసు మారుతి, నట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

**- కార్మికులకు ఏడవ తారీఖు లోపు వేతనాలు చెల్లించాలి**

**- సి అండ్ ఎండి కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత**

**- ఏఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్**



– గోదావరిఖని, ఫిబ్రవరి 14: (ప్రజాకలం ప్రతినిధి)
సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు గా పని చేస్తున్న వారికి జేబిసిసిఐ నిర్ణయించిన హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా 7వ తేది లోపు వేతనాలు చెల్లించె విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని గురువారం రామగుండం పర్యటనకు వచ్చిన సింగరేణి సి అండ్ ఎండి కి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని విఠల్ నగర్, పైవింక్లయిన్ ఏరియా ల్లో ఉన్న కాంట్రాక్టు కార్మికులను కలిసి అనంతరం జరిగిన వేర్వేరు సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి లో దాదాపు ముప్పై వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రామగుండం రీజియన్ లో పర్యటనకు వచ్చిన సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు సరిపోవడం లేదని, వారికి వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెలా 7వ తేది లోపు చెల్లించాల్సిన వేతనాలు 20వ తారీకు వరకు కూడా చెల్లించడం లేదని, దీని వల్ల వారు సకాలంలో వేతనాలు అందక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెలా 7వ తేది లోపు చెల్లించె విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం కాంట్రాక్టు కార్మికుల కు ఇవ్వాల్సిన సిఎంపిఎఫ్ చిట్టీలను ఇవ్వడం లేదని, దీని వల్ల కార్మికులకు పి.ఎఫ్.నిలువలు ఎంత ఉన్నాయో తెలవడం లేదని, వెంటనే సిఎంపిఎఫ్ చిట్టీలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు యాజమాన్యం ప్రకటించిన ప్రమాద బీమా 40 లక్షల రూపాయలు ఎలాంటి షరతులు లేకుండా కార్మికుడికి ఏ బ్యాంకు లో ఖాతా ఉన్నా వర్తించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు ప్రతి సారి ఇవ్వాల్సిన రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని, రక్షణ పరికరాలు ఇవ్వక పోవడం వల్ల వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు, వెంటనే యూనిఫాం, బూట్లు, హెల్మెట్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చట్ట ప్రకారం కార్మికులకు ఇవ్వాల్సిన లీవులు ఇవ్వడం లేదని, పైగా తప్పని సరి పరిస్థితుల్లో విధులకు హాజరు కాని కార్మికులకు పైన్ ల పేరుతో మస్టర్ కు 350 రూపాయలు జీతం లో కట్ చేస్తూ కార్మికుల పై ఆర్థిక భారం మోపుతున్నారని, ఈ విధానాన్ని రద్దు చేయాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో డిమాండ్ పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం చొరవ చూపాలని, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు కోట వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు వరికొప్పుల కొమరమ్మ, దేవమ్మ, పద్మ, సారయ్య, మహేశ్, సంతోష్, రాజు, రమ, వనిత, సంధ్య, సత్తయ్య తో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన మహిళ అరెస్ట్




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం)
ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో మహిళని మావల పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్ఐ విష్ణువర్ధన్ వివరాల ప్రకారం.. NZBకు చెందిన స్వరూప అనే మహిళ ADB లోని రాంనగర్కు చెందిన సాయితేజకు వెటర్నరీ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.1.50 లక్షలు తీసుకుంది. ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోగా రేపు మాపు అంటూ వాయిదాలు వేస్తోంది. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## యువరైతు ముసుకు రాజేందర్ రెడ్డి బ్రెయిన్ డెడ్ తో నలుగురికి ఉపయోగపడే అవయవాలు

ఎండపల్లి, ఫిబ్రవరి 14 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొడిశేలపేట గ్రామం లో యువరైతు ముస్కు



రాజేందర్ రెడ్డి వయస్సు (35) సంవత్సరాలు గత గురువారం 6.2.2025 రోజున ఉదయం 9 గంటల ప్రాంతం లో తల తిరిగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా వెంటనే వారి బంధువులు కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా సిటీ స్కాన్ చేసి రిపోర్ట్ బ్రెయిన్ స్ట్రోక్ అని వైద్యులు చెప్పారు వెంటనే వీరికి ఆపరేషన్ చేసినారు కాని 10.2.2025 రోజున సాయంత్రం తదుపరి వైద్య సేవల కొరకు యశోద సోమాజి గూడ హాస్పిటల్ కి తీసుకు వెళ్లడం జరిగినది అక్కడి వైద్యులు ప్రాణం నిలబెట్టడానికి అన్ని రకాల వైద్య సేవలు అందించి చివరికి 13.2.2025 రోజున బ్రెయిన్ డెడ్ అయిన విషయం వారి బంధు వులకు తెలియజేయడం జరిగినది డాక్టర్ల కోరిక మేరకు రాజేందర్ రెడ్డి అవయవాలను దానమియ్యమని కోరగా వారి కుటుంబ సభ్యులు ముసుకు సంజన వారి తల్లి బుధవ్వ మరియు వారి అన్నలు మహేందర్ రెడ్డి దేవేందర్ రెడ్డి గార్లు ఒక నలుగురి ప్రాణాలు నిలబెట్టుట కొరకు అవయవ దానానికి ఒప్పుకోవడం జరిగినది మృత్యువు తో 8 రోజులు పోరాడిన రాజేందర్ స్వర్గలోక ప్రాప్తి కలగాలని కుటుంబ సభ్యులు సోదరులు తెలిపారు.

## బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తుల పై కేసు నమోదు

గొల్లపెల్లి ఫిబ్రవరి 14 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని చిల్వకోడూరు గ్రామానికి చెందిన ఎం.డి మజీద్ ను బుధవారం రోజున రాత్రి 8 గంటలకు చందోలి గ్రామానికి చెందిన కటారి వంశీ, అశ్విన్ రావు, గుల్లకోట సత్యం , దావు తిరుపతి అను వారు మజీద్ కి ఫోన్ చేసి తిట్టి చిల్వకోడూరు ఎక్స్ రోడ్ వద్దకు వచ్చి బూతులు తిట్టి చంపుతానని బెదిరించినారని ఎండి మజీద్ పోలీసుల కు ఫిర్యాదు చేశారు .పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఇంటిని,సామాన్లు మారుస్తున్న ఇంటి యజమాని..!

## పోయిన ఇంటి లింక్ డాక్యుమెంట్స్..!

వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 14(ప్రజాకలం ప్రతినిధి ) ఇంటిని,వస్తువులు మారుస్తున్న సమయంలో తమ ఇంటికి సంబందించిన లింక్ పత్రాలు ఎక్కడో పోయాయని సొల్లెటి నర్సింహా చారి అన్నారు.ఆయన ఓ ప్రకటనలో సోల్లెటి నర్సింహా చారి (50)తండ్రి చంద్రయ్య చారి వృత్తి కంసాలి(ఆవుసుల) వికారాబాద్ జిల్లా,తాండూర్ ఇంద్రానగర్ జీవిస్తున్నాను.తమ ఇంటికి సంబంధించిన లింక్ పత్రాలు 392/2000 ఆఫ్ ఎస్ఆర్ఓ 1506 నెంబర్ ఉన్నాయి.తమ ఇంటిని వస్తువులను మారుస్తున్న గత నెల 2వ తేదీ 2025నా సమయంలో లింక్ డాక్యుమెంట్స్ ఎక్కడో పడిపోయాయి.ఎంత వెతికినా కనపడడం లేదని చెప్పారు.ఇట్టి దానిపై నేను పేపర్లో ఇవ్వడం జరుగుతుందన్నారు.

## జమలాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తల్లాడ కాంగ్రెస్ నేతలు..

తల్లాడ ఫిబ్రవరి 14 ( ప్రజా కలం న్యూస్ ): ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామికి వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లిఖార్జున్ రావు, వద్దే రామారావు, పగడాల లచ్చిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మేడి కృష్ణ పాల్గొన్నారు.



## డైమండ్ ఫుడ్ కోర్ట్, మధు జనరల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ ఫిబ్రవరి 14(ప్రజాకలం ప్రతినిధి ):

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ ఫుడ్ కోర్ట్ ,మరియు మధు జనరల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ లను చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవాబుపేట మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న న్యూ డైమండ్ ఫుడ్ కోర్ట్ అలాగే మధు జనరల్ ఫ్యాన్సీ స్టోర్ యజమానులు ఉద్దేశిస్తూ. వినియోగదారులను నమ్మకంతో వ్యాపారం చేస్తూ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అందరినీ ఆకట్టుకునే విధంగా, నమ్మకంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన తలారి శేఖర్

వికారాబాద్ ఫిబ్రవరి 14(ప్రజాకలం ప్రతినిధి ):



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి గాంధీభవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నవాబుపేట మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ తలారి శేఖర్ జక్కిడి శివ చరణ్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఏఐసీసీ అధిష్టానం తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డిని డిసెంబర్ 24నా నియమించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికై ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నవాబుపేట్ మండల అధ్యక్షులు టిప్పు సుల్తాన్,యువజన నాయకులు జగదీష్, ప్రశాంత్,భుజంగం,పరమేష్, వెంకటేష్,రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళ మెడలోంచి గొలుసు అపహరణ:



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం)

నిజామాబాద్ లో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలి మెడలో నుంచిదుండగుడు బంగారు గొలుసును అపహరించుకు వెళ్లాడు. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వీక్లీ మార్కెట్కు చెందిన విజయ ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. ఇదే అదునుగా భావించిన దుండగుడు ఇంట్లోకి ప్రవేశించి మహిళ మెడలో నుంచి మూడున్నర తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వన్ టౌన్ ఎస్ఐ మొగులయ్య తెలిపారు.

## మెడికల్ కౌన్సెలింగ్లో అన్యాయం



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం)మెడికల్ కౌన్సిలింగ్ SC, ST, BC విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రం గౌడ్ ఆరోపించారు. మెడికల్ కౌన్సెలింగ్ బీ, సీ కేటగిరీలో రిజర్వేషన్ పాటించకపోవడంతో అన్యాయం జరుగుతుందన్నారు. అదే విధంగా ముందు జనరల్ కోటా నింపిన తర్వాత రిజర్వేషన్ కోటా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్ బకాయిలను విడుదల చేయాలని కోరారు.

## కవితకు జగ్గారెడ్డి వార్నింగ్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజా కలం)




ఎమ్మెల్సీ కవిత 'పింక్ బుక్' వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిని అనవసరంగా గెలకొద్దన్నారు.'రెడ్ బుక్, పింక్ బుక్ రాయడం ఏంటి. నువ్వు రాయడం, ఆయన రాయడం అవన్నీ ఎందుకు. ప్రతిపక్షంలో ఉండి మాట్లాడాలి తప్ప రెచ్చగొట్టొద్దు. గతంలో మోడీని రెచ్చగొడితేనే నిన్ను లోపల పెట్టారు. గతంలో మీ నాన్న దుకాణం మొత్తం ఖాళీ చేశాడు. నీ పని నువ్వు చేసుకో" అని వ్యాఖ్యానించారు.

## అనుమానాస్పద స్థితిలో 16 గొర్రెలు,మేకలు మృతి

### - గొర్రెల కాపరిని పరామర్శించిన సురేష్ నాయక్

పాలేరు ఫిబ్రవరి 14(ప్రజా కలం న్యూస్)



పాలేరు ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్, ఆటో నగర్ నందు గుర్రలపాడు కు చెందిన గొర్రెలు కాపర్లు అయిన బుర్ర.వెంకన్న,దొడ్డ.ఉపేందర్,దొడ్డ.వీరభద్రమ్ లు గత 10 సంవత్సరాల నుండి గొర్రెలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.రోజు వారీ దినచర్య లో భాగంగా గొర్రెలను మేతకు తోలుకొని వచ్చినారు.మధ్యహాన సమయంలో సుమారు పదహారు గొర్రెలు,మేకల అనుమానాస్పదంగా మృతిచెందాయి.సుమారు 2,40,000/- రూపాయల వరకు నష్టం వాటిల్లిందని గొర్రెలు కాపర్లు వాపోయారు.విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అక్కడికి చేరుకొని గొర్రెలు కాపర్లను పరామర్శించి, తక్షణమే స్పందించి వెటర్నరీ డాక్టర్ కి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేసారు.వెంటనే స్పందించిన డాక్టర్ గొర్రెలకు పంచనామా చేశారు.వీటి మృతికి కారణం అయిన అంశాలను రిపోర్ట్ ద్వారా తెలియచేస్తం అన్నారు.ఈ విషయాన్ని మంత్రి గారి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, దృష్టికి సురేష్ నాయక్ తీసుకువెళ్లడం జరిగింది.దానికి స్పందించి జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు.గొర్రెలు కాపర్ల కు సానుభూతి తెలియజేసారు.వారితో పాటు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పీ చారి,మధులపల్లి మార్కెట్ డైరెక్టర్ భద్రకాళి,నాయకులు బొల్లం.వెంకన్న,శేష్ రెడ్డి,సత్తార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

### - ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి

### - కలెక్టరేట్లో నూతన చాంబర్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ఫిబ్రవరి 14( ప్రజా కలం న్యూస్ )

సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు.

డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మంఫిబ్రవరి 14( ప్రజా కలం న్యూస్)

ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కస్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు.

అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధుని సన్నిధిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### బాబ పల్లకి సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్

(నందిగామ ఫిబ్రవరి 14 ప్రజా కలం ప్రతినిధి)




నందిగామ మండల పరిధిలో చేగూరు గ్రామంలో శుక్రవారం సాయినాథ దేవాలయ 16 వ వార్షికోత్సవ వేడుకలు ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై పూజలు చేశారు.వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ సాయినాధుని పల్లకి సేవలో పాల్గొన్నారు. వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, మంకాల శ్రీశైలం, ఎం శ్రీనివాస్ గౌడ్,ఎం భాస్కర్, రాజశేఖర్ ,చేగూరు గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు, సాయిబాబ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంతాపం

### - క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడిన లోక్ సభ సభ్యులు

పాలేరు ఫిబ్రవరి 14(ప్రజా కలం న్యూస్)



పాలేరు నెలకొండపల్లి మండల పరిధిలోని గువ్వల గూడెం నుంచి గ్రానైట్ రాళ్ల లోడుతో ఖమ్మం వస్తున్న డీసీఎం వెనుక టైర్ల ఫ్రేమ్ భాగం విరిగి..ముదిగొండ సమీపంలో బోల్తా పడిన దుర్ఘటనలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటో డివిజన్ కైకొండాయి గూడెం కు చెందిన వీరన్న, హుస్సేన్ అనే ఇద్దరు మృతి చెందిన నేపథ్యంలో.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సూచిస్తూ..ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మరియు ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు తో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఫోన్ లో మాట్లాడారు.

## వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు.. పట్టించుకోని అధికారులు

### - పరిశీలననే తప్ప పరిష్కారం శూన్యం

### - అధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు

### - అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లీకేజీ మరమ్మతు పనులు చేపట్టాలని వేడుకోలు..

( నందిగామ, ఫిబ్రవరి 14 ప్రజ కలం ప్రతినిధి)

మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో హకీమ్ కిరణం ఎదుట మిషన్ భగీరథ పైపు లీక్ అయ్యి గత నెల రోజుకుగా నీళ్ల వృథాగా పోతున్నాయి.ఊరు మధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడం పై గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు ఏరులై పరుతూ కాలనీ వాసులు రాక పోకలకు ఇబ్బంధులకు గురిచేస్తున్న ప్రజల కష్టాలు పంచాయతీ సిబ్బందికి కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నెల రోజుల నుండి నీరు వృథాగా పోతున్న అటు మిషన్ భగీరథ అధికారులు ,ఇటు పంచాయతీ అధికారులకు కానరావడం లేదా అని ప్రశ్నిస్తున్నారు.భగీరథ పైప్ లికేజ్ సమస్యను పలు మార్లు పంచాయతీ సెక్రటరీ దృష్టికి,మాజీ ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వాపోయారు. ఓ వైపు గ్రామాల్లో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇలా నీటిని వృథా చేయడమేంటని ప్రశ్నస్తున్నారు. మండలంలో మిషన్ భగీరథ నీరు రాక మహిళలు బిందెలు తీసుకొని నిరసన తెలిపే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు

### - సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం ఫిబ్రవరి 14( ప్రజా కలం న్యూస్)

క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడవల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

హెడ్ మిస్టర్ శ్రావ్య, ఐఏఎస్ భాను డిఇఓ పావని, ఎంఈఓ ఇందు

గుమ్మడవల్లి హెడ్ మాస్టర్ ధర్మనాయక్

ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

కందుకూరు, ఫిబ్రవరి 14, (ప్రజా కలం)



కందుకూరు మండల కేంద్రం ఎంపీ యూపీఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఛాత్రోపాధ్యాయులుగా హెడ్ మిస్టర్ శ్రావ్య, ఐఏఎస్ భాను శ్రీ, డిఇఓ పావని, ఎంఈఓ ఇందు వీరితోపాటు 20 మంది చాత్రో పాధ్యయులు కావడం జరిగింది. గుమ్మడవల్లి హెడ్ మాస్టర్ ఎం ధర్మనాయక్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్,గుమ్మడవెల్లి తండా ప్రధానోపాధ్యాయులు కట్ట గోపాల్, కోలన్ గూడా ఉపాధ్యాయులు ప్రభాకర్ గారు, ఇమామ్ గూడా ఉపాధ్యాయులు బాలరాజ్, ఆకుల మైలారం ఉపాధ్యాయులు ధనంజయ , వెంకటేష్ , అహమ్మద్ బి మేడం గారు, అమృత, ఐఆర్పి బాలాజీ , గుమ్మడవల్లి ఉపాధ్యాయులు విజయ దుర్గ, రాధిక , భరత్ అశ్విని , గ్రామ యువకులు మస్కు మహేష్, నాగటి శివకుమార్, భరత్ పాల్గొనడం దిగ్విజయము చేయడం జరిగింది.

# ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడం లక్ష్యం

## మణికొండ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,ఫిబ్రవరి 14,(ప్రజా కలం)





ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడం లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. రూ.5.50 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం ప్రారంభోత్సవాలు చేశారు.నిక్నామ్పూర్, పుప్పాల గోడలలో బస్తీ దౌఖానాలను ప్రారంభోత్సవం చేశారు. వార్డ్ నెంబర్ 8, 18, 4, రూ.2.31 లక్షలతో కాళోజి పార్క్, లి కె పి ఆర్ పార్క్,అబ్దుల్ కలాం పార్కులో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. రూ 95 లక్షలతో వార్డు నెంబర్ 18 పుప్పాలగూడలో నిర్మించిన సీవరేజ్ లైను సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. రూ 30 లక్షలతో వార్డు నెంబర్ 11 నెమలి నగర్ లో నిర్మించనున్న బస్తీ దవఖానాన్ని ప్రారంభించారు. రూ.1.95 లక్షలతో నెమలి నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహాయ సహకారాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని వర్గాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం తనకు తెలుసని ఆయన అన్నారు.ఆయన వెంట ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్థానికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత

## దివ్య దేవరాజన్, సీఈఓ సెర్ప్, సునీత కృష్ణన్ ప్రజ్వల ఫౌండర్

మహేశ్వరం, ఫిబ్రవరి 14, (ప్రజా కలం)





మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ప్రజ్వల సంస్థ ఫౌండర్ సునీత కృష్ణన్ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో డా. ఏంసిఆర్ హెచ్ ఆర్ డి నందు రాష్ట్ర స్థాయి రెండు రోజుల శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ దివ్య దేవరాజన్ ఐఏఎస్ సీఈఓ సెర్ప్ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో సన్నిహితంగా ఉండే సెర్ప్ మహిళా సంఘం సభ్యులు వారి ఆర్థిక సామజిక స్థితి గతులను గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముక్యంగా పాఠశాలలు మహిళా సంఘాల వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు, సామజిక కారణాలు దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహలలో అమ్ముతున్నారు, కాబట్టి మన డిపార్ట్మెంట్ జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమతం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చు. సునీత కృష్ణన్ పద్మశ్రీ అవార్డు గ్రహిత ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకురాలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు. ముక్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహలలో అమ్మబడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముక్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా, చట్టాలు బి ఎన్ ఎస్ , ఐ టి పి ఏ ,, పి ఎస్ ఏం ఏ , సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ హెచ్ది సునీత, ప్రాజెక్ట్ మేనేజర్ సరిత, ఏపీఎం అరుంధతి, డీపీఎం సురేఖ రెడ్డి, ప్రజ్వల జూనియర్ డైరెక్టర్ అహ్మద్ ఆలీ, ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ, సురేష్ కుమార్, అంబర్ సింగ్, మితాళి రాజ్, స్రవంతి మరియు ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, పెద్దపల్లి, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుండి డీపీఎం లు, ఏపీఎం లు, విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నేత కీసర యాదిరెడ్డి పరామర్శించిన : కేఎల్ఆర్

మహేశ్వరం, ఫిబ్రవరి 14, (ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నేత కీసర యాదిరెడ్డి అనారోగ్యంతో కొంత కాలంగా బాధపడుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మీర్పేట్ స్వగృహంలో యాదిరెడ్డిని పరామర్శించారు.పక్షవాతం నుంచి మెల్లగా కోలుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు కిచ్చెన్నకు తెలిపారు.

ఆయుర్వేదం సహా ఇతర మార్గాలను అన్వేషించాలని తనకు తెలిసిన ప్రముఖ డాక్టర్లతో లక్ష్మారెడ్డి ఫోన్లో మాట్లాడారు.

సీనియర్ నాయకులు యాదిరెడ్డి త్వరగా కోలుకుని ప్రజాజీవితంలోకి రావాలని కేఎల్ఆర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్, బడంగ్ పేట కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీ. కె. నరేందర్ రెడ్డి

శంషాబాద్, ఫిబ్రవరి 14, (ప్రజా కలం)



శంషాబాద్ మండల కేంద్రం మదనపల్లి గ్రామ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపల్ మదనపల్లి ఏరియాలో పెట్రోల్లింగ్ విధులు నిర్వహిస్తుండగా అందజ సమయంలో మదనపల్లి గ్రామ పరిధి లో ఎన్ హెచ్ -44 రోడ్డు పై ఒక ఆక్సిడెంట్ జరిగింది. డయల్ 100 కాల్ రాగా వెంటానే ఫిర్యాదుదారుడు అతనితో పాటు పెట్రోల్ మొబైల్-%×% డ్రైవరు గా విధులు నిర్వహిస్తున్న ఎస్పిఓ విజయ శంకర్ లు కలిసి సంఘటన స్థలానికి వెళ్ళి చూడగా అక్కడ శంషాబాద్ నుండి షాదనగర్ వైపు వెళ్ళు మార్గంలో ఒక గుర్తు తెలియని వాహనం ఒక గుర్తుతెలియని వ్యక్తి కి టక్కరించగా అట్టి గుర్తు తెలియని వ్యక్తి రక్త గాయాలతో అక్కడే పడి చనిపోయినాడు. అట్టి గుర్తు తెలియని వ్యక్తిని పరీక్షించి చూడగా అతను బిగ్గరు గా ఉన్నడాని, చామనచాయా కలర్ లో వుండి ముస్లిం వ్యక్తిగా వున్నాడు అతని వయస్సు అందజ 40-45 సంవత్సరాలు, ఎత్తు 5.4” కలదు అని తెలుపుతూ పీఎస్కు వచ్చి ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసినాడు, ఇట్టి విషయం పై కేసస్పెషల్ మోదు చేసి దర్యాప్తు చేస్తునాము అని శంషాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీ. కె. నరే%శీ%దర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు చూస్తే ఇలా.... ప్రయాణించేది ఎలా ?

శంషాబాద్, ఫిబ్రవరి 14, (ప్రజా కలం)



ప్రమాదానికి నిలయంగా మధుర నగర్ రోడ్డు

**ప్రమాదానికి నిలయంగా మ్యాన్ హెూల్**

**వాహనాదారుల ఇబ్బందులు మున్సిపల్ అధికారులకు పట్టదా**

**నెలలు గడుస్తున్న ఈ రోడ్డు మాత్రం మున్సిపల్ అధికారులకు సిబ్బందికి కనిపించదా...**

**శంషాబాద్ మున్సిపల్ మధుర నగర్ కాలనీ రోడ్డు దుస్థితి**

**రోడ్డు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి**

రోడ్డు చూస్తే ఇలా ప్రయాణించేది ఎలా శంషాబాద్ మున్సిపల్ ప్రధాన రహదారి మధుర నగర్ కాలనీలో కొన్ని నెలలు గడుస్తున్న రోడ్డు మాత్రం గుంటలు నిత్యం మురికి వాటర్ తో రోడ్డు ప్రతిరోజు ఇలాగే ఉంటుంది కానీ మున్సిపల్ అధికారులకు సిబ్బందికి ఇది కనిపించడం లేదా అని స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధుర నగర్ కాలనీలో ఉన్న మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ రోడ్డు గుండా రోజు ప్రయాణించాలంటే వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వాహనదారుల ఇబ్బందులు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి పట్టదా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. వాహనదారులకు ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా అని మున్సిపల్ అధికారులపై స్థానిక ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ఉన్న మురికి వాటర్ నుండి నడుచుకుంటూ వెళ్లాలంటే కాలనీ ప్రజలు స్థానికులు ఇబ్బంది పడుతున్నారని వారు ఇబ్బందులు గమనించి తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు వాహనదారులు కోరుతున్నారు.



## శ్రీ ప్రగతి యువజన సంఘం నూతనంగా కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడు దయ్యాల హరీష్ కురుమ



కందుకూరు, ఫిబ్రవరి 13, (ప్రజా కలం)



కందుకూరు మండలం కొత్తూరు గ్రామ పంచాయతీలో ఉన్న శ్రీ ప్రగతి యువజన సంఘం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా దయ్యాల హరీష్ కురుమ, ఉపాధ్యక్షుడు మీగడి హరి ప్రసాద్, జనరల్ సెక్రెటరీ కర్నాటి ఆకాష్ గౌడ్, కోశాధికారి ఆయిల మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా దయ్యాల శివ కుమార్, కాటం విష్ణు గౌడ్, హరీష్, అఖిల్ యువజన సంఘం సలాదారులు దయ్యాల శ్రీకాంత్, మీగడ శ్రీకాంత్ కర్నాటి శ్రవణ్ కుమార్, కర్నాటి సాయి, కర్నాటి రాజేష్, దయ్యాల రాజు, పగిడిపాల గణేష్, బొక్క శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రైతు దీక్ష కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్, ఫిబ్రవరి 13, (ప్రజా కలం)





ఆమనగల్ పట్టణంలో 18వ తారీకు జరుగు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు దీక్ష కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్,ఎన్.అనురాధ పత్యా నాయక్, దశరథ్ నాయక్, గంప వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీ నరసింహ రెడ్డి, లచ్చిరాం నాయక్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, రమేష్ నాయక్, వడ్డే వెంకటేష్, వరికుప్పల గణేష్, సాయిలు, యాదయ్య, సతీష్, శివకుమార్, హేమ్లా నాయక్, గణేష్ నాయక్, శివ,సైదులు గౌడ్,ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికురాలు నరసమ్మ మృతదేహానికి నివాళులర్పించిన

## జిల్లా ఉప అధ్యక్షులు జాజాల రుద్రకుమార్

## గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13,(ప్రజా కలం)




రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ కార్మికురాలు నరసమ్మ 65 సంవత్సరాలు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది జిల్లా ఉప అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్ ఆమెకు సిఐటి జెండా కప్పి పూలమాలవేసి ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం వారు ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలి చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలి అని ప్రభుత్వం వారిని డిమాండ్ చేయడం జరిగింది. మున్సిపల్ కార్మికులు కలిసి 4000 రూపాయలు కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, జవాన్లు జగన్ మోహన్ రావు, రామాంజనేయులు, నవీన్, లక్ష్మీనారాయణ, సుభాష్,సురేష్, శ్రీధర్,ట్రోఫీ.మల్లేష్, సిహెచ్ వెంకటేష్,కృష్ణ, కార్మికురాలు ప్రభావతి. నరసమ్మ సుజాత,సబిత, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన

## మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి



బాలాపూర్, ఫిబ్రవరి 13, (ప్రజా కలం)

హైదరాబాద్,నాంపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలో మతిస్థిమితం సరిగ్గాలేక మాసినబట్టలతో, పెరిగిన జుట్టు,గడ్డంతో ఏదో ఆలోచిస్తూ దిగలుగా కూర్చున్న వ్యక్తి కనిపించడంతో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో అతనిని చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం జరిగింది.కొన్ని రోజుల తర్వాత అతని గురించి వివరాలు కనుగొనగా తన పేరు అజి అబ్రహం షాజీ అని చెప్పడం జరిగింది.అతనికి పునర్జన్మ కల్పించి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో వైద్యం అందించాము.అలాగే ఆధార్ కార్డు తీయించే ప్రయత్నం చేయగా అతనికి ఇంతకు ముందు ఆధార్ కార్డు ఉండడంతో ఫింగర్ ప్రింట్ ద్వారా అతని అడ్రస్ కనుక్కోగలిగాము. ఆధార్ కార్డులో ఉన్న మొబైల్ నెంబర్ కు కాల్ చేసి తన కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో అతని తల్లి రెజిని అబ్రహం ఆశ్రమానికి వచ్చి తన కుమారుడిని చూసి బోరున ఏడ్చారు.సంవత్సరం నుండి తన కుమారుడి ఆచూకీ కోసం చేయని ప్రయత్నం లేదని తన కుమారుడిని మళ్ళీ చూస్తామనుకోలేదని అన్నారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వెంకటేష్ సమక్షంలో అజి అబ్రహం షాజీని తన కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వెంకటేష్ మాట్లాడుతూ పోలీస్ వారు చేయాల్సిన పనిని తన భుజాల పైన వేసుకుని మాకు ఎంతగానో సహకరిస్తూ, వందల మంది అభాగ్యులను చేరదీసి తన కుటుంబాల చెంతకు చేర్చిన గొప్ప ఘనత కలిగిన వ్యక్తి గట్టు గిరి అని కొనియాడారు. మాతృదేవోభవ ఆశ్రమం ఇలాగే గొప్ప గొప్ప కార్యక్రమాలు చేయాలనీ,మా పోలీస్ వారి పూర్తి సహకారం ఆశ్రమానికి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి, ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వెంకటేష్ ,అజి అబ్రహం షాజీ, రెజిని అబ్రహం ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## స్తానిక సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన

## మణికొండ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 13, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని కలిసి స్తానిక సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. అందులో పుప్పాలగూడ గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ పక్కన 2019 లో రూపాయలు 45 లక్షల బడ్జెట్ తో బాబాసాహెబ్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ ఇంతవరకు ఆ భవన నిర్మాణ విషయం గూర్చి ప్రస్తావించక పోవడం గమనించ తగ్గ విషయమని, ప్రస్తుతం 75 వ రాజ్యాంగ నిర్మాణ సంవత్సరం కావడం సందర్భంగా అంబేద్కర్ భవన నిర్మాణ గురించి ఏ రకమైన చర్యలు చేపట్టకపోవడం శోచనీయం అన్నారు. ఈ సందర్భంగా పుప్పాలగూడ గ్రామ ప్రజల సంతకాల సేకరణ గావించి కలెక్టర్ కి సమర్పించడం జరిగింది. అంతే కాకుండా గతంలో పుప్పాలగూడ గ్రామం నుంచి ఊరికి సంబంధించిన స్మశాన వాటికకు రహదారిని పునర్నిర్మించాలని ఇప్పుడున్న బిల్డర్ల ఆర్.ఎం.సి ప్లాంట్ ను తొలగించాలని కోరడమైనది. ముస్లింల స్మశాన వాటికకు నెక్నాంపూర్ గ్రామంలో స్థలం కేటాయించాలని కోరిన సందర్భంగా దాదాపు సంవత్సరం క్రితం సర్వే చేసి రిపోర్టు దాఖలు చేయమని ఎమ్మార్వో గండిపేటకి సూచించినప్పటికీ ఈరోజు వరకు సర్వేయర్ లేదు అన్న నెపంతో కాలయాపన జరుగుతున్నది. కొన్ని వేలమంది ముస్లిం సోదరులకు ఉపయోగపడే స్మశాన వాటికకు వెంటనే స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగినది. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75 వ సంవత్సరం పురస్కరించుకొని పుప్పాలగూడ గ్రామంలో తానాషా నగర్ హుడా కాలనీ పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టించుట కొరకు అనుమతి కోరడమైనది. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేంద్ర, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, సుమన్, భాను చందర్, ఆరీఫ్ మొహమ్మద్, సుమ నళిని, ఉసేన్, అశ్వక్ అలీ, మణి, బొడ్డు శ్రీధర్, తిరుపతి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.


# ఫిబ్రవరి 14న అమరవీరులను స్మరించుకుందాం



- వి హెచ్ పి బజరంగ్ దళ్
- కుటుంబ విలువలను కాపాడాలి
- పబ్, డ్రగ్ కల్చర్ అంతం కావాలని బజరంగ్దళ్ డిమాండ్
- ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ

మహేశ్వరం,ఫిబ్రవరి 13, (ప్రజా కలం)

ఫిబ్రవరి 14 అంటే కేవలం వాలెంటెన్స్ డే మాత్రమే కాదు.. దేశ రక్షణలో వీరమరణం పొందిన పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం" అని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నేతలు పేర్కొన్నారు. దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే దినంగా ఫిబ్రవరి 14న నిర్వహించుకోవాలని ఆ సంస్థల నేతలు యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఫిబ్రవరి 14న అమరవీరుల సంస్కరణ దివాస్ గోడపత్రికలను విడుదల చేశారు. విదేశీ ముష్కరుల చేతిలో వీరమరణం పొందిన జవాన్ల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువకులు, విద్యార్థులు భరతమాత సేవలో తరించాలని సూచించారు. ప్రేమ ముసుగులో వికృత చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్ళు తెరిచి, బుద్ధితో వ్యవహరించాలని అన్నారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా దగ్గర వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరేలా క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తూ ఫిబ్రవరి 14న అమరవీరులను స్మరించుకుందామని పేర్కొన్నారు. జిల్లాలోని



అన్ని మండలాలలో శుక్రవారం ఉదయం అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత్ లో అపవిత్ర కార్యకలాపాలకు స్థానం లేదు.

సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన భారత దేశంలో వాలెంటెన్స్ డే వంటి అపవిత్ర కార్యక్రమాలకు తావు లేదని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నేతలు స్పష్టం చేశారు. వాలంటైన్స్ డే పేరుతో యువత స్పృహను కోల్పోయి వ్యవహరించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

భారతీయ జీవన విధానము, కుటుంబ విలువలను కాపాడుకుంటూ.. అన్యోన్యమైన దాంపత్య జీవితం గడపాలని పేర్కొన్నారు. రాధాకృష్ణుల ప్రేమను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రేమికులకు సూచించారు. విలువలతో కూడిన కుటుంబ జీవనం సాగాలంటే, పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండాలని యువతకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రులు, అన్నదమ్ములు తమ పిల్లలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు గుర్తు చేశారు. పబ్ కల్చర్, డ్రగ్ కల్చర్ విషయంలో పోలీసులు, డ్రగ్స్ నియంత్రణ అధికారులు, ఇతర యంత్రాంగం కూడా చాకచక్యంగా వ్యవహరించి యువతను మత్తు నుంచి దూరంగా ఉంచాలని బజరంగ్ దళ్ నేతలు డిమాండ్ చేశారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ శ్రీ చైతన్య పాఠశాలలో ఫర్నిచర్ ధ్వంసం

మేడ్చల్ : మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. మృతి చెందిన అఖిల కుటుంబానికి న్యాయం చేయాలంటూ బీజేవైఎం, ఎస్ఎఫ్ఐ నేతలు కార్యకర్తలు ధర్నాకు దిగారు. పాఠశాలలోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేసారు. పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అఖిలవది ఆత్మహత్య కాదు..శ్రీ చైతన్య హత్య అని అన్నారు. విద్యార్థిని కుటుంబానికి 5 కోట్లు నష్టపరహారం చెల్లించాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. జిల్లా విద్యాధికారి దిగి రావాలని నినాదాలు చేసారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## చికెన్ సెంటర్లపై అధికారుల దాడులు

సికింద్రాబాద్ : బేగంపేట్ అన్నా నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన చికెన్ సెంటర్లపై కంటోన్మెంట్ ఆహార భద్రత అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దాదాపు 600 కిలోల కుళ్లిన చికెన్ ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పూర్తిగా కుళ్ళి పాడైపోయిన స్థితిలో ఉన్న చికెన్ న్ విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఎస్ఎస్ఎస్, రవి చికెన్ దుకాణాలలో 600 కిలోల చికెన్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు మూడు నెలల పాటు నిల్వ ఉంచిన తక్కువ ధరకు మద్యం దుకాణాలు బార్లకు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించిన కంటోన్మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు పాడైపోయిన చికెన్ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో కుళ్ళిన చికెన్ విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## రామగుండంలో సింగరేణి ఎండి పర్యటన

రామగుండం : కార్మికుల రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తెలిపారు. చైర్మన్ చేపట్టిన చైతన్య యాత్రలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగుండం లో పర్యటించారు. రామగుండం జి డి కె 11 ఇంక్లైన్ గనిలో పర్యటించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులు అధికంగా ఉన్న రామగుండం, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ తదితర ప్రాంతాలలో రెండు రోజులుగా చైతన్య యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ప్రతి గనిలో కార్మికుల సమస్యలు అడిగి తెలుకున్నట్లు తెలిపారు. రానున్న వేసవి కాలంలో విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు నిరంతరం బొగ్గు సరఫరా చేస్తున్నామని... థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎలాటి బొగ్గు కొరత లేకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ యాత్ర లో చైర్మన్ తో పాటు సింగరేణి డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

భద్రాద్రి కొత్తగూడెం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు ,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్, భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు గురువారం ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బెలుం సింగవరం గ్రామంలో గ్రామ సభలు...

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ముఖ్యఅతిథిగా రెవెన్యూ అధికారులు వీఆర్వో నారాయణరెడ్డి, సచివాలయ కార్యదర్శిపర్వేజ్, ఇంజనీర్ అసిస్టెంట్ రఘురాం, సర్వేయర్ సురేష్, పాల్గొన్నారు. విఆర్ఓ నారాయణరెడ్డి గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో భూ రీ సర్వే గురించి అధికారులు చర్చించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు డి. శంకర్ రెడ్డి, పెద్ద రామ సుబ్బారెడ్డి,కట్టుబడి రామ్మోహన్, వెంకట సుబ్బయ్య, రామచంద్రుడు, బాల కంబయ్య, సుధాకర్, నరసింహులు, రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన పనిలేదు

అమరావతి : బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుచున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు పశు సంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలోబర్డ్ ఫ్లూ సమస్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు బోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటు వంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రుడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారి పై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు మరియు కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫౌల్ట్రీల్లో ఈ వ్యాది సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నామని, ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని మరియు ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటు వంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గ్రుడ్లను నాశనం చేయడం జరిగిందన్నారు.

అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన

# పట్టించుకోరా

**జిల్లా కలెక్టర్, విలేజ్ సెక్రటరీ ఎంపీఓ డిపీఓ కు ఫిర్యాదు చేసిన**
**చౌదరి గూడ మాజీ వార్డు సభ్యుడు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్**
**అయినా అక్రమ నిర్మాణాలు ఎందుకు అవడం లేదు**
**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ జోరుగా అక్రమ నిర్మాణాలు**
**తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు**



శంషాబాద్, ఫిబ్రవరి 14, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ రెవెన్యూలో సర్వే నంబర్ 213,214 లో భారీ అక్రమ ప్రహరీ గోడ జిల్లా కలెక్టర్ కు చౌదరి గూడ మాజీ వార్డు సభ్యుడు తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు చేసిన ఫిర్యాదును చెత్తబుట్టలో పడవేసి ఎవరికి ఫిర్యాదు చేస్తే నాకేమీ లే అన్నట్టుగా ఉంది పంచాయతీ కార్యదర్శి వ్యవహారం ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిలిపివేయడం లేదు చౌదరిగుడా అక్రమ నిర్మాణాలపై గ్రామ కార్యదర్శి ఎంపిఓ, డిపిఓ,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పట్ల అధికారుల పైపులు అనుమానాలు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి ఈ అక్రమ నిర్మాణాలు గ్రామ కార్యదర్శికి ఎంపీ ఓ కు కనిపించడం లేదా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం అధికారులు ఎందుకు విఫలమవుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.చౌదరిగుడాలో అక్రమ నిర్మాణాలు ఆగే వరకు నా పోరాటం ఆగదని తాళ్ల శ్రీనివాస్ అన్నారు.అక్రమ నిర్మాణాలు అడ్డుకోవలసిన అధికారులే ప్రోత్సహించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించిన రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్

**కేంద్రం నుండి వివిధ పథకాల ద్వారా వస్తున్న నిధుల వివరాలను కోరుతూ**
**మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అంబోజి శ్రీనివాస్**
**కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి**
**బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి**

బాలాపూర్, ఫిబ్రవరి 14,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి తో కలిసి 2018 వ సంవత్సరం నుండి జనవరి 31 2025 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్ మరియు స్మార్ట్ సిటీ మిషన్స్ ద్వారా విడుదలైనటువంటి నిధుల, పూర్తయిన పనులను, మిగిలిపోయిన పనుల వివరాలను కోరుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ లు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లావ్యాప్తంగా అమలు అయ్యే



విధంగా దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఈ మేరకు జిల్లా దిశా కమిటీ మెంబర్ గా ముందుగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, జిహెచ్ఎంసి డివిజన్ లలో పర్యటిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించామని తెలిపారు.



## వంశీ లాంటి మృగాలు ఉండాల్సింది జైలులోనే..

మంగళగిరి : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వల్లభనేని వంశీ లాంటి పశువు బయట ఉండకూడదని, జైల్లో ఉండాలని ప్రజలం దరూ కోరుకు న్నారు. భారతదేశం నుంచి పారిపోయే ప్రయత్నం చేసి చివరకు జైలులో ఊచలు లెక్కబెడుతున్నాడు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వ్యక్తి...వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే ప్రాణాలతో ఉండే వాడు కాదు. ఈ రోజు కూడా అరెస్టు తర్వాత రకరకాల నాటకాలకు తెరలేపాడు. మా పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఒక పేద వ్యక్తిని ప్రాణాలు తీస్తానని భయపెట్టి కేసు విత్ డ్రా డ్రామాలాడాడు. వల్లభనేని వంశీ చేసిన పాపాలు ఒకటి కాదు..రెండు కాదు...భాషకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అధికారంలో లేనప్పుడు చంద్రబాబు నాయుడు ఏం పీకుతాడని వాగాడు. ఉడకబెట్టిన నాగడదుంప, ఉత్త గొట్టం ఊరేగింపు అంటూ ఏదేదో ఎదవ కూతలు కూశాదని అన్నారు.


లోకేష్ బాబు గురించి కూడా అనుచిత వ్యాఖ్యలతో రెచ్చిపోయాడు. వంటి నిండా ఫ్యాట్ పెంచుకుని పెద్ద పుడింగిలా నోటికొచ్చినట్టు ఏదేదో కూతలతో చెలరేగాడు. వంశీది అసలు మనిషి జన్మేనా..అతనిలో మానవత్వం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడడు. క్రూరమృగం లాంటి వంశీని మొదట ఆయన కుటుంబసభ్యులే శిక్షించాలి.. అతడు క్షమించాల్సిన వ్యక్తి కాదు. మా నాయకులను ఏం పీకుతారంటూ కూసిన వంశీ ఎన్నికల ఫలితాల సమ యంలో మొదటి రౌండ్ లోనే అమెరి కాకు పారిపోయాడు . ఇండియాను వదిలేసే ప్రయత్నం చేసిన పిరికిపంద వల్లభనేని వంశీ. వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా క్రూరమైన పాలన ఇప్పుడు లేదని గ్రహించి తిరిగి ఇక్కడే ఉంటున్నాడు. వల్లభనేని వంశీ పేరు చెబితేనే చార్లెస్ శోభారాజ్ గుర్తుకొస్తాడు . చంద్రబాబు నాయుడు చీటర్ అంటూ సాక్షిలో ఈ రోజు జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్లు చూశాం. మద్యపాన నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి ప్రతి నెలా రూ.350 కోట్లు చొప్పున 20 వేల కోట్లు దోచుకోవడంతో పాటు నాసిరకం మందుతో ప్రజల ప్రాణాలు తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి..ఇక్కడ చీటర్ జగన్మోహన్ రెడ్డా...చంద్రబాబు నాయుడా అని ప్రశ్నించారు.

వారంలో సీపీఎస్ రద్దు అన్నాడు...ఏటా జాబ్ క్యాలెండర్ తో పోస్టుల భర్తీ అన్నాడు..ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ అని ప్రగల్భాలు పలికాడు..పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలను మోసం చేసింది ఎవరు..జగన్మోహన్ రెడ్డి కాదా.. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అసలు రాజధానే లేకుండా చేసిన చీటర్ ఎవరు. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసి ఈ రోజు మా నాయకుడిని చీటర్ అంటావా...నువ్వెంత...మీ బతుకెంత. తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. వైసీపీలో ఒక్క జగన్ రెడ్డే కాదు..టాప్ టూ బాటమ్ అందరూ అలాగే ఉన్నారు. ప్రధానంగా వంశీ లాంటి నలుగురైదుగురు చట్టానికి అతీతులు కాదు. మా కార్యకర్తల్ని కొట్టడం, చంపడం, దోచుకోవడం లాంటివి చేసిన ఆ జంతువులు కూడా కచ్చితంగా ఊచలు లెక్కపెట్టాల్సిందే. రాష్ట్రంలో ప్రజలతో పాటు టీడీపీ కార్యకర్తలు కొంచెమైనా తృప్తిగా ఉండాలంటే ఐదేళ్లు అరాచకాలకు పాల్పడిన వారికి శిక్ష పడాలి. మేము చేయని తప్పులకు అక్రమ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం., అర్థరాత్రుల వరకూ పోలీసు స్టేషన్లలో కూర్చోబెట్టారు...మా నాయకుడి చంద్రబాబు నాయుడుతో పాటు సామాన్య కార్తకర్తలెందరినో జైలులో పెట్టారు...

మా ప్రభుత్వం చట్టానికి లోబడి ముందుకు సాగుతూ అరాచకాలకు పాల్పడిన వారిని శిక్షించడం ద్వారా ప్రజల్లో భరోసా నింపుతుందని అన్నారు.బొత్స, భూమనలు బ్లడ్ టెస్ట్ చేయించుకోవాల్సిన అవసరం ఉంది..వారిలో మనుషులకు ఉండాల్సిన రక్తం ఉందా...అని పరిశీలించాలి. ఈ రోజు మీడియా ముందు చిలక పలుకులు పలకడం కాదు..తప్పు చేసిన రోజే చెక్కతో కొట్టుండాలి. మనుషులు వాడకూడని భాష వాడిన వంశీని సమర్థించడం సిగ్గుచేటు...ఆయనను అరెస్ట్ చేయకుండా ఏం చేయాలో చెప్పండి. ఏ తప్పు చేయకపోతే మొదటి రౌండ్ ఫలితం తర్వాతే ఎందుకు పారిపోయా డు. ఇలాంటి వారిని సమర్థించి, ప్రోత్సహించే జగన్మోహన్ రెడ్డికి ఒక రాజకీయ పార్టీని నడిపే అర్హతే లేదు. జగన్మోహన్ రెడ్డిని చూసి అందరూ అలాగే తయారవుతున్నారు..జైలుకు పోతే ముఖ్యమంత్రి కావొచ్చని నాయ కులను ప్రోత్సహించే నాయకుడిని గతంలో ఎప్పుడూ చూడలేదు. వల్లభ నేని వంశీ అరాచకాలు, దోపిడీలు, దుర్మార్గాలపై సీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు..

# హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌కు ఫుల్ డిమాండ్

హైదరాబాద్ : అంతర్జాతీయ సంస్థల నుంచి డిమాండ్ పెరుగుతుండడం, పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతున్న తరుణంలో హైదరాబాద్ లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ అంచనాలకు మించి పెరిగిపోతుందని.. రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సర్వీసెస్ సంస్థ సీబీఆర్ఈ వెల్లడించింది. ఈ సంస్థ హైదరబాద్ సాఫ్ట్వేర్ ఎంటర్ప్రైసెస్ అసోషియేషన్ సంయుక్తంగా విడుల చేసిన నివేదికలో.. దేశీయంగా మిగతా నగరాలతో పోల్చితే ఆఫీస్ స్పెస్ కు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారిందని ఈ నివేదిక వెల్లడిస్తోంది. రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇలానే పెరుగుతూ.. 2030 నాటికి 20 కోట్ల చదరపు అడుగులకు చేరుకుంటోందని వెల్లడించింది. ప్రస్తుతం నగరంలో 1.37 కోట్ల చదరపు అడుగుల మేర ఆఫీస్ స్పేస్ వినియోగంలో ఉన్నట్లు తెలిపిన ఈ నివేదిక.. గత పదేళ్లతో పోల్చితే దాదాపు మూడు రెట్ల ఆఫీస్ స్పేస్ హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చినట్లు తెలిపిందిప్రస్తుతం దేశంలో ఐటీ సహ ఇతర విభాగాల్లో అనేక సంస్థలున్న బెంగళూరు, దిల్లీ, చెన్నై వంటి నగరాల కంటే హైదరాబాద్ వైపు ఇంటర్నేషనల్ సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలిపిన సీబీఆర్ఈ నివేదిక.. ప్రధాన నగరాల్లో ఉన్న ఆఫీసు స్థలంలో హైదరాబాద్ వాటా 15%గా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో 18శాతం గ్రీన్ సర్టిఫైడ్ ఆఫీస్ స్టాక్ గా పేర్కొంది. హైదరాబాద్ నగరంలో 2024లో 1.23 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ బుకింగ్ అయ్యింది. ఇందులో.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలటిక్స్ వంటి రంగాలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంట్ కు తీసుకున్నట్లు వెల్లడైంది. మొత్తంగా టెక్నాలజీ సంస్థల వాటానే 31% గా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో ఐటీ రంగాలకు చెందిన సంస్థల నుంచి 30– 35 శాతం డిమాండ్ ఉంటుండేది. కానీ.. ఇప్పుడు ఇతర రంగాల నుంచి సైతం పోటీ



ఎక్కువ అవుతుండడం, ఆయా రంగాల సంస్థలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంటుకు తీసుకుంటుండడంతో ఐటీ సంస్థల వాటా తగ్గిపోతున్నట్లు నివేదిక తెలిపింది. మొత్తంగా హైదారాబాద్ నగరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా, బయో టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాల సంస్థలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు, ఇక్కర అద్దెలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. రెండేళ్ల కాలంలోనే ఈ సంస్థల ఆఫీస్ స్పేస్ వినియోగంలో 12శాతం వృద్ధి రేటు నమోదైంది. గతేడాది ఆఫీస్ స్పేస్ తీసుకున్న మొత్తం సంస్థల్లో బీసీసీల వాటానే 43% గా ఉండడం ఆశ్చర్యపరుస్తోంది. ఈ సంస్థల ఏర్పాటులో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. జీసీసీల్లో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. గత ఏడాదిలో 53 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాన్ని జీసీసీలు అద్దెకు తీసుకున్నాయి. రానున్న ఐదేళ్లల్లో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ గిరాకీ 1.5 రెట్లు పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేస్తోంది. ఈ స్థాయిలో ఆఫీస్ స్పేస్ పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రధాన కారణమని విశ్లేషించిన నివేదిక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చోరవతోనే ఇది సాధ్యపడుతోందని ప్రశంసించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నిరంతరం దృష్టి సారించడంతో పాటు, ఏఐ, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో పెరుగుతున్న పెట్టుబడులతో హైదరాబాద్ కు ఈ డిమాండ్ ఏర్పాటినట్లు తెలుపుతోంది. అలాగే.. ఇక్కడి బలమైన ఎ/ఎమా పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన యువత లభిస్తుండడంతో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ఏర్పాటు సాధ్యమవుతోందని తెలిపింది. పైగా నగరంలో తక్కువ ధరల్లోనే అద్భుతమైన స్పేస్ అందుబాటులోకి రావడంతో పాటు ఇక్కడి వసతులు, వనరులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా పనిచేస్తున్నట్లు నివేదిక తెలిపింది.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:14 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన చిన్నబోయిని లక్ష్మన్ గురువారం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మార్కుక్ మండల్ బిసి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు బోయిని స్వామి కొట్టాల మహేష్ తదితరులు వున్నారు



## జోరుగా గ్రామాలలో పీడీఎస్ బియ్యం పట్టివేత

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 14.


మండల పరిధిలోని శేరిపల్లి బందారంలో ఇంట్లో నిల్వ ఉంచిన ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం టాస్క్ ఫోర్స్, పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన జోడు భిక్షపతి అనే వ్యక్తి రేషన్ బియ్యం సేకరించి తన ఇంట్లో నిల్వ ఉంచగా టాస్క్ ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 17 సంచుల్లో 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. జోడు బిక్షపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రక్తదానం మహా దానం - ఎమ్మెల్సీ యాదవరెడ్డి

### దత్త డయాగ్నస్టిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### ఘనంగా దత్త డయాగ్నస్టిక్ ఆరవ వ వార్షికోత్సవ వేడుకలు

రక్తదానం మహాదానమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు శుక్రవారం గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో దత్త డయాగ్నస్టిక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాతల ద్వారా రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్



చైర్మన్ రాజమౌళి, ఐఎంఏ గజ్వేల్ ప్రెసిడెంట్ నాగమున్నయ్య,డాక్టర్ లింగం మాట్లాడుతూ రక్త దానం మహా దానం అని, ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చు అని రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారమవుతామని,రక్తదానం శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ బి సుజాత సాయి దంపతులను అభినందించారు, ప్రతి ఒక్కరు సేవా నిరతి కలిగి ఉండాలని, దత్త డయాగ్నస్టిక్ సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శేషం శ్రీనివాస చార్యులు, డాక్టర్ నరేష్ బాబు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు,18 వ వార్డు సభ్యులు,దత్త డయాగ్నస్టిక్ సిబ్బంది,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## సొంత ఇల్లు లేక వైకుంఠ దామంలోనే అన్ని అందని ద్రాక్షగా డబల్ బెడ్ రూమ్

గజ్వేల్:14 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో తంగేళ్లపల్లి భీష్మాచారి 45 సంవత్సరాలు వృత్తిరీత్యా కార్పెంటర్ గత రెండు రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మేడ్చల్ పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఇతనికి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతనికి సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంటి యజమాని ఒప్పుకోకపోవడం తో వైకుంఠ దమం ప్రాంగణం నుండే అంతక్రియలను నిర్వహించారు. వైకుంఠ దహనం ప్రాంగణంలోని ఖాళీ షెడ్ నుండి దహనశాల వరకు అంతక్రియాలను నిర్వహించారు. వీరికి కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇంటిలో ప్రస్తుతం నివాసం ఉంటున మల్లన్న సాగర్ ముంపు గ్రామాల బాధితులు ఖాళీ చేయయపోవడం తో గత్యంతరం లేక వైకుంఠ దామం నుండే అంతక్రియలు నిర్వహించారు. గతంలో ఇలాంటి పరిస్థితిలు కొందరికి ఎదురు అయ్యాయి.



# నేడు బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు



నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి14 ప్రజాకలం

.ఈ సృష్టి మీద రోజుకు ఎందరో పుడుతూ ఉంటారు, ఎందరూ గిడుతూ ఉంటారు. అందులో కొందరు మాత్రవే మహనీయులుగా అవతార పురుషులుగా ఆరాధ్యదైవాలు చరిత్ర పుట్టలో నిలిచి, చరిత్రను తిరగరాసి ఆదర్శవంతులుగా సమాజంలో నిలుస్తారు. మరికొంత మంది మాత్రం చరిత్ర సృష్టిస్తారు.. ఆ కోవకు చెందిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు. బంజారాలకు దశ ,దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ జన్మించారని చరిత్రకారులు చెబుతుంటారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా ఆ హింస సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో ఇతర కులాల వారికి కూడా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శంగా నిలిచారు. మహారాజ్ దేవత మేరామయాడికి సేవకుడిగా ఆమెకే షరతులు విధించి సాధించుకున్న భక్తుడు. బంజారాల ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేశారు. తమను హింస పెడుతున్న బ్రిటిష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి కృషి చేశారు. ఫిబ్రవరి 15న ఆయన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తోంది.

సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ రాంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మాణిబాయి దంపతులకు జన్మించారు.భీమానాయక్ కు నలుగురు కుమారులు సేవాలాల్, హప, బాదు, బాణ, సేవాలాల్ మొదటి వారు. పుట్టుకతోనే మహా జ్ఞానిగా ఉన్నారు. చిన్నతనంలోనే సకల విద్యలను అభ్యసించారు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవారు. ఒకరోజు మేరామయాడి కలలో దర్శనమిచ్చి సేవాలాల్ ను భగత్ గా మారాలని సూచించింది. తాను మద్యం ముట్టనని, మాంసం తిననని రక్తతర్పణ చేయలేననీ, మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం చేయలేనని సేవాలాల్ చెబుతారు. భక్తితో మాత్రమే పూజించగలనని విన్నవిస్తారు. దీంతో మేరామాయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతుంది.

సేవాలాల్ చిన్న తమ్ముడు బాణాను, ఆంబోతును, గుర్రాలను, 3,755 పశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. సేవాలాల్ కు ఒక పూట భోజనం కూడా కరవవుతుంది.తన జీవిత కాలంలో ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ స్వశక్తితో జీవించే మార్గాన్ని చూపిస్తూ తండా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను పారదొలి సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను, ఆర్థిక అసమానత్వంతో కృంగిపోతున్న సమాజాన్ని రూపుమాపడానికి అనేక సంస్కరణలు ఉద్యమంలాగా చేపట్టి తండా తండా తిరిగి చైతన్యం పరుస్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి తన జీవితాన్ని త్యాగం చేసి సమాజ సేవ కోసం అంకితం చేసిన మహనీయుడు సేవాలాల్ తన పేరులో ఉన్న సేవాభావాన్ని మాటల్లో చెప్పకుండా తాను అనుకున్న ప్రతి పనిని ఆచరణలో చేస్తూ ప్రజల మనలను పొందారు. దేశవ్యాప్తంగా ప్రజల ఆరాధ్యదైవంగా నేడు కొలువబడుతున్నారు. అందుకే నేడు వారిని ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజంలో ఐక్యమత్యంగా ముందుకు సాగుతుంది అని భావించవచ్చు. సేవాలాల్ మహారాజ్ భక్తజనుల ఆరాధ్యదైవంగా దేశవ్యాప్తంగా బంజారా సమాజంలో భగవత్ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక కాంతి వీరుడుగా పూజించబడుతున్న ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆనాడు. సమాజంలో ఆ శాంతి సంక్షోభంతో ఉన్నప్పుడు తన ధర్మ బోధనల ద్వారా జాతిని ధర్మమార్గంలో నడిపించి జాగ్రత్త పరిచి బంజారా సమాజంలో ఆదర్శం ఐక్యమత్యాన్ని చూపించిన బంజారా జాతి యొక్క శక్తిని శాంతిని ఉత్సాహాన్ని ఐక్యమత్యాన్ని పెంపొందించు తపస్వి దైవం సంభూత సంపన్నుడు బంజారా జాతిని దశ దిశా నిర్దేశిస్తు సంరక్షిస్తున్న దైవం శ్రీ భగవాన్ సేవాలాల్ మహారాజ్ గారు బంజారా జాతీలో అతి చిన్న వయసులోనే తన అమూల్యమైన సందేశంతో దశ దిశా నిర్దేశస్తూ సమాజంలో అనేక సామాజిక సంస్కరణలు చేపట్టి నిరంతరం సమాజసేవ వారికి తన జీవితాన్ని త్యాగం చేసి దైవ సన్నిధి చేరుస్తున్నారు. ఆయన మార్గాన్ని ఆదేశిక సూత్రాలను పాటించి పుణ్యాత్ముల అవుదాం.

ప్రతి తండాలో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించాలి

లంబాడీల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్

బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు.ప్రతి తండాలో భోగ్ భండారో కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ కార్యక్రమాలు చేపట్టాలి.సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలి మిగతా నాయక్,కౌన్సిలర్ బంజారాలందరూ తమ సంస్కృతిని కాపాడుకుంటూ సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకోవాలి. జాతి అభ్యున్నతి కోసం పోరాటం చేసిన ఘనత సేవాలాల్ మహారాజ్ కే దక్కుతుంది. ఏ ప్రభుత్వమూ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించలేదు.ప్రభుత్వం బంజారాల మనోభావాలు గుర్తించి సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరం.




## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు.

గజ్వేల్:14 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన భారత సైనికులకు నివాళులర్పిస్తూ శుక్రవారం గజ్వేల్ పట్టణంలో బజరంగ్ దళ్ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ స్థానిక వివేకానంద విగ్రహం నుండి ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద యూటర్న్ తీసుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముగిసింది. దీనికి పెద్ద ఎత్తున మహిళలు యువకులు సీనియర్ సిటిజన్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదరాబాద్ గాంధీభవన్ లో పాల్గొన్న - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 14.

హైదరాబాదులోని గాంధీ భవన్ లో జరిగిన కుల గణన ఎస్సీ వర్గీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన కులదరణ ఏసీ వర్గీకరణ సంబంధించిన విషయాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణ గురించి ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, పాతూరి వెంకట స్వామి గౌడ్, ఖానాపూర్ బ్లాక్ అధ్యక్షులు కాడర్లా గంగ నరసయ్య, దౌలతాబాద్, రాయపోల్ , మీరు దొడ్డి మండలాల అధ్యక్షులు పడాల రాములు, తప్పెట్ల సుధాకర్, మిద్దెల రాజేశం, దౌల్తాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు శశికాంత్ మిరుదొడ్డి ఉపాధ్యక్షులు ఎండి హర్షద్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు భీమా ను కూలీల కు వర్తింప చేయాలి.

### -డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్:14 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

రైతులకు అమలు చేస్తున్న రైతు భీమా పథకాన్ని కూలీ కుటుంబాలకు వర్తింప చేయాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన దళితులైన తండ్రి బండారి మల్లయ్య, కొడుకు రవిందర్ ల కుటుంబాన్ని డిబిఎఫ్ నేతలు శంకర్, దాసరి ఎగొండ స్వామిలు శు



క్రవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్, దాసరి ఎగొండ స్వామి లు మాట్లాడుతూ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో తండ్రి కొడుకులు ఆత్మ హత్య చెసుకొవడం బాధకరమన్నారు. కూలీ కుటుంబాలకు రైతు భీమా పథకాన్ని వర్తింప చేయాలన్నారు. కూలీ కుటుంబాలకు బీమా సౌకర్యం లేకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి దళిత కూలీ కుటుంబాలను అదుకొవాలన్నారు. తండ్రి మల్లయ్య చనిపొయి మూడు నెలల అవుతున్న రైతు భీమా పథకం మంజూరులో వ్యవసాయ, ఎల్.ఐ.సి, పోలీసు అధికారులు నిర్లక్ష్యం విడనాడి వెంటనే మంజూరు చేయాలన్నారు. పోలీసులు వెంటనే పైనల్ రిపోర్ట్ ను వెంటనే అందించాలన్నారు. మృతుల బార్య లు సుశీల, అనిత లకు వితంతు పెన్షన్ లను మంజూరు చేయాలన్నారు. మృతుడు రవిందర్ ముగ్గురు కుమార్తెలైన స్నేహ,లౌక్య,రుషిక ల ఉన్నత చదువుల బాధ్యతను ప్రభుత్వం చెపట్టాలన్నారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) పథకం కింద ఆర్థిక సహాయం అందించాలన్నారు.

## ఉగ్రవాదం పై మోడీ హాయంలో ఉక్కుపాదం

### -బీజేపీ నేత బానుక మల్లికార్జున్

### ఫుల్వామ ఘటనకు అరేళ్లు, అమర జవాన్ లకు నివాళ్ళు

కంటోన్మెంట్ : ఫిబ్రవరి 14 ప్రజాకలం ప్రతినిధి

ఉగ్ర మూకల ఆటలు కట్టించే విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ వెనుకంచ వెయ్యబోరని కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ భానుక మల్లికార్జున్ స్పష్టం చేశారు.పుల్వామా ఘటన జరిగి ఆరు ఏళ్ళు గడిచినా మరిచిపోలేమని వివరణ ఇచ్చారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు కంటోన్మెంట్ బీజేపీ తరుపున నివాళ్ళు అర్పించారు. అనంతరం కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఉగ్రవాదంను కూకటి వేళ్ళతో తొలగించేలా చర్యలు తీసుకున్నారని స్పష్టంచేశారు.రాబోయే రోజుల్లో భారత దేశం ప్రపంచ దేశాలను శాసిస్తుందని ఆయన జ్యోస్యం చేప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు,స్థానికులు పాల్గొన్నారు.



## భారతీయ మండల్ గ్లోబల్ టెక్స్టైల్ ఎక్స్పోలో పోచంపల్లి ఇక్కత్ మగ్గం ప్రదర్శన.

### ఇక్కత్ మగ్గాన్ని ప్రదర్శిస్తున్న చేనేత కళాకారుడు భోగా బాలయ్య.

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి, 14 ( ప్రజా కలం ప్రతినిధి)

ఢిల్లీలోని ఈనెల 14 నుండి 17 వరకు నిర్వహిస్తున్న భారతి మండల్ గ్లోబల్ టెక్స్టైల్ ఎక్స్ ప్రో2025 లో భాగంగా సుమారు 100 దేశాల టెక్స్టైల్



రంగానికి చెందిన ప్రపంచ స్థాయిలో ఉన్న టెక్స్టైల్ ఎక్స్పో ప్రదర్శన నిర్వహిస్తుండగా. ఈ సందర్భంగా హైదరాబాదులోని వీవర్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో పోచంపల్లి చెందిన చేనేత కళాకారుడు భోగ బాలయ్య ఆధ్వర్యంలో పదివేల రంగుల డబల్ ఇక్కత్ చేనేత మగ్గం ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ దేశాలకు చెందిన టెక్స్టైల్ ప్రతినిధులు మొగ్గని సందర్శించాచి చేనేత వస్త్ర కళ నైపుణ్యాన్ని తిలకించి అద్భుతంగా ఉందని వారన్నారు.సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద టెక్స్టైల్ ప్రతినిధులు పాల్గొంటున్న ఇంత పెద్ద ఎక్స్పోలో చేనేతకు సంబంధించి ఏకైక మొగ్గాన్ని ఏర్పాటు చేయడంతో పాటు చేనేత కళను ప్రదర్శించడం ఎంతో గొప్పగా ఉందని ఆయన అన్నారు. వీరితో పాటు చేనేత కళాకారుడు గంజి విజయ్ కుమార్ ఉన్నారు.

## దేవగిరి రైలు ఓ గంట ఆలస్యం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 14:

శుక్రవారం లింగంపల్లి సికింద్రాబాద్ నుంచి ముంబైకి నడిచే దేవగిరి రైలు నిజమాబాద్ రైల్వే స్టేషన్ కి ఓ గంట ఆలస్యంగా చేరుకుంది. శనివారం ఉదయం ముంబైకి సరైన సమయానికి చెరుకుంటుందా లేదా అంటూ యాత్రికులు అనుమానం వ్యక్తపరిచారు. మధ్యాహ్నం 12:25 గంటలకు లింగంపల్లి రైల్వే



స్టేషన్ నుంచి బయలు దేరి నిజమాబాద్ కు సరిగా 3:48 నిమిషాలకు చేరుకోవాల్సింది పోయి 4:51కి వచ్చింది. అనగా ప్లాట్ ఫారంపై ఓ గంట మూడు నిమిషాలు లెట్ చేరుకుంది. ఈ తతంగం ప్రతి రోజు జరుగుతుందని రోజువారీ ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రైల్వే మంత్రులు అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్న. ఒకవైపు మేక్ ఇన్ ఇండియా, వందే భారత్, ప్రపంచ దేశాలకు "విశ్వగురు" అంటూ దేశ రాజకీయ నాయకులు బాతల వర్షం కురిపిస్తుంటారు. ఇదే ట్రైన్లో స్లిపర్ కోచ్లో రిజర్వేషన్ లేని జనరల్ టికెట్ వారు ఎక్కి క్రౌడ్ చేస్తుండగా టికెట్ మాస్టర్ ఏమి చేస్తున్నారని మరో ప్రశ్న. ప్రయాణికుల ఆసౌకర్యాలకు గుర్తింపు దేవగిరి ట్రైన్ అని చెప్పొచ్చు.

## ఆరోగ్యం పోషణ పట్ల మహిళలను చైతన్యం చేయాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 14:

జిల్లాలో గల మహిళా సంఘా సభ్యులకు ఆరోగ్యం.. పిల్లల పోషణ, పరిసరాలు పరిశుభ్రత, పారిశుధ్యం, రక్తహీనత, సమతుల ఆహారం తీసుకునేలా, గర్భవతిగా తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించాలని




ఏపిఎం, సీసీ లకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు, ఆదాయం పెరిగిన దానికి తగిన విధంగా ఖర్చులు పెరిగినా విధంగా జీవన శైలిలో మార్పులు, మంచి ఆహారపు అలవాట్లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, మంచి ఆహారపు అలవాట్లు జీవన ప్రమాణాలను పెంచుతాయని, ఆరోగ్యమే మహాభాగ్యంగా మహిళలందరూ జీవించాలని కోరారు. శిక్షణ కార్యక్రమాల్లో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, రిసోర్స్ పర్సన్లుగా డిపిఎం సాయిలు, శ్రీనివాస్, ఏపిఎం సరోజినీ, గంగాధర్, రాజేందర్ అన్ని మండలాలు ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 14:

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ మోర్తాడ్ సిఐ గుండప్ప ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి మండలంలోని సర్పంచ్ తండాలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా విక్రయిస్తున్న బానావత్ భక్తి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# జర్నలిస్టులారా కదలిరండి

## మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిందే



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి14:

నిజాయితీగా రాసిన ఒక అక్షరం విలువ కోట్ల రూపాయలు ఇచ్చిన సరిపోదు. జర్నలిస్టుల కోసం, జర్నలిస్టుల కొరకు జర్నలిస్టులతో తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితిలో ఏమి మార్పు రాలేదు. వ్యవస్థను మార్చే శక్తి కేవలం జర్నలిస్టుల కలానికి సాధ్యం. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు గౌరవప్రదంగా అందిస్తున్న అక్రిడిటేషన్ కార్డును కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం. ఒక వర్గానికి ఒక కులానికి మాత్రమే పని చేసే యూనియన్లు ఎక్కువ కాలం నిలువ లేవు.

" జర్నలిజంకు స్వేచ్ఛను ఇవ్వండి"

యూనియన్ల పేర్లతో జర్నలిజాన్ని కించపరచొద్దు


జర్నలిస్టులు అంటే డబ్బు కూడా పెట్టేవారు కాదు.సమాజానికి వారధిగా పనిచేసేవారు. పెంపుడు కుక్కలను ఒళ్ళో కూర్చోబెట్టుకుంటాము కానీ సాటి జర్నలిస్టులను అనుగదొక్కుతాం. ఎంత సిగ్గుచేటు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు స్వేచ్ఛ భంగం కలిగించే విధంగా ఉన్నాయి. జర్నలిజం అంటే తన వ్యక్తిగత ప్రయోజనాలకు కాదు. ఎవరు తప్పు చేసినా వేలెత్తి చూపడమే జర్నలిజం నిజాయితీగా వార్తలు రాసే జర్నలిస్టులు చాలామంది ఉన్నారు. కానీ ప్రతి చోట వారు అణచివేతకు గురవుతున్నారు. న్యాయబద్ధమైన, సమాజాలను అభివృద్ధి చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు, హెల్త్ కార్డును అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.



## బ్లాక్ డే సందర్భంగా కొవ్వొత్తుల తో నివాళులు

నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 14 ప్రజాకలం

పుల్వామా లో బాంబు దాడిలో అమరులైన వీర జవాన్లు ను స్మరిస్తూ యువకులు కొవ్వొత్తులు వెకిగించి నివాళులర్పించారు. మండలంలోని అక్కంపల్లి గ్రామంలో యువకులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు.



## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. పాల్వాన్ కుమార్.

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 14.

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రోగులకు అందించే వైద్య సేవలలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. పాల్వాన్ కుమార్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకాస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరునుహొరికార్డుల ద్వారా తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలలోని ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్ష నమూనాలను రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ గదిలో ఉన్న మందులను ఈ ఔషధ రికార్డులనుహొపరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకుహొనాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెంచాలని, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. తెలంగాణ హబ్ కు రక్త నమూనాలను అధిక సంఖ్యలో పంపించాలన్నారు. డెలివరీ క్యాలెండర్ అంచనా తేదీ తయారుహొచేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అయ్యేవిదంగా ప్లానింగ్ చేసుకోవాలనిహొప్రజలకు ఎప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రేవతి, వైద్యాధికారులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ కిరణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చారిత్రక వారసత్వ సంపదను సంరక్షించాలి

## -ప్రముఖ వక్త, ముఖ్యాతిథి, చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి14:బాల్కొండ స్థానిక చరిత్రను అందరికీ తెలియజేయాలనీ, ప్రాచీన చరిత్ర రక్షింపబడాలనే సదాశయంతో ఏర్పడిన "బాల్కొండ ఖిల్లా పరిరక్షణ సమితి" కార్యనిర్వాహక అధ్యక్షుడు బి.ఆర్ నర్సింగ్ రావు ప్రముఖ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం బాల్కొండ ఖిల్లా గుట్టపై పాఠశాల విద్యార్థులకు చరిత్రపై ఆసక్తిని పెంపొందించుటకు "బాల్కొండ ప్రాచీన చరిత్ర'' అనేఅంశంపై సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భీంగల్ కు చెందిన ప్రముఖ చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్ ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... దక్షిణ భారత్ లోనే అత్యంత ప్రాచీనమైన ప్రాంతం బాల్కొండ స్వతంత్ర రాజ్యాంగ ఉండేది. మల్లయోధులైన అల్లయ్య, కొండయ్య అనే ఇద్దరు అన్నదమ్ములు అల్లకొండను పరిపాలించారు. క్రీ.శ 1059 నుండి అల్లకొండకు ఘనమైన చరిత్ర కలదు. అల్లకొండ (బాల్కొండ) దాదాపు ఆ కాలంలోనే 39 ఎకరాలకు పైగా విస్తీర్ణంతోనూ, చుట్టూ 9 కొండలతో, కోటకు ప్రధానంగా 6 ప్రవేశ ద్వారాలు, కోట చుట్టూ కందకం, కందకంలో

మొసళ్లను పెంచేవారు. అల్లకొండ ను రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు, కాకతీయులు, బహుమనీలు, కుతుబ్ షాహీలు, అసఫ్ జాహీలు పాలించారు. ఇలా బాల్కొండ చరిత్రను కంకణాల రాజేశ్వర్ వివరించారు. మద్రాసు అత్యున్నత న్యాయస్థానంలో ఉన్నత హెూదాలో (1780-1836)లో పనిచేసిన ఏనుగుల వీరాస్వామి 1830 లో కాశీ యాత్రలో భాగంగా హైదరాబాద్ పట్టణం నుండి బయలుదేరి ఆర్మూర్ మీదుగా పాదయాత్రగా జూన్ 26 నుండి 29 వరకు యాత్ర చేస్తూ 3 రోజులు బాల్కొండ లోనే గడిపానని ఏనుగుల వీరాస్వామయ్య రాసిన "యాత్ర చరిత్ర" గ్రంథంలో బాల్కొండ ప్రస్తావన ఉందని కంకణాల రాజేశ్వర్ ఈ సందర్భంగా విద్యార్థులకు చారిత్రక విషయాలను తెలియజేశారు. బాల్కొండ ఖిల్లా గుట్టపై12వ శతాబ్దానికి చెందిన కాకతీయుల కాలం నాటి శివాలయం ముందు గల శిలాశాసనం, పెద్ద పెద్ద బురుజులు, కోటలు, భారీ ఫిరంగి, అశ్వశాల, గజశాల, సైనిక స్థావరాలు, ప్రాచీన కోనేరు, అత్తా కోడళ్ళ బావి, అల్లయ్య, కొండయ్యల శిలా విగ్రహాలు, పరమ శివ భక్తురాలైన సైదానబి సమాధి మున్నగునవి చూడవచ్చు అని సవివరించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు భూసం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బొట్ల మధుసూదన్, సంయుక్త కార్యదర్శులు సంతోష్, డి.పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు వెంకటేష్, అశోక్ ట్రావెల్ బ్లాగ్స్ యూట్యూబ్ సృష్టికర్త బొజ్జ అశోక్ కుమార్, శాంభవి హై స్కూల్, నవీన్ హై స్కూల్, కృష్ణవేణి హై స్కూల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుడు శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి




మల్కాజిగిరి,ఫిబ్రవరి14 (ప్రజా కలం ప్రతినిధి)

సేవలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ డా.రాంచంద్రునాయక్ సూచించారు.గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాజీ మంత్రివర్యులు రవీందర్ నాయక్ అమర్ సింగ్ తిలావత్,అతిథులుగా స్టేట్ టాక్స్ జాయింట్ కమిషనర్ అమర్ నాయక్, డిప్యూటీ కమిషనర్ భీమ్లా నాయక్,హెచ్పీసీఎల్ మేనేజర్ మంగీలాల్ నాయక్,డిఈ బాలాజీ రాథోడ్,కార్పొరేటర్ సుమన్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా.రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ జీవితం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి గురించి మంచి విషయాలను చెప్పారని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు.ఆయన జీవితాంతం బంజారాల అభివృద్ధికై త్యాగం చేశారన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో అందరూ బాగుండాలని కోరుకున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవాటం కోసం ఉదయం ఒక గంట సేపు వ్యాయామం చేయాలని సూచించారు.మాజీ మంత్రి రవీందర్ నాయక్,అమర్ సింగ్ తిలవత్ లు మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని,జాతీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి ముందుకు సాగాలని కోరారు.గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను అన్ని వర్గాల విద్యార్థులు ప్రజలు చదివి మంచి విషయాలను గ్రహించి వారి జీవితంలో వాటిని పాటించి ప్రతి ఒక్కరు గొప్పగా జీవించాలని తెలిపారు. అతిథులు రన్ లో విజేతలుగా నిలిచిన వారికి మెడల్ తో సత్కరించి,నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్,ప్రధాన కార్యదర్శి విజయ నాయక్,రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ నందు నాయక్,పిడి ప్రకాష్ రాథోడ్, రెజ్లింగ్ కోచ్ జైపాల్ నాయక్, ఓయు అధ్యక్షులు హనుమంతు నాయక్,సతీష్ నాయక్,ప్రవీణ్ నాయక్, నరేందర్ నాయక్,హరి నాయిక్,రాజశేఖర్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో మరణించిన సిఆర్పిఎఫ్ జవాన్లకు నివాళులర్పించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు

మల్కాజిగిరి,ఫిబ్రవరి14,(ప్రజా కలం ప్రతినిధి)

మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ గౌతమ్ నగర్ చౌరస్తాలో, జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా బాంబు దాడిలో అమరులైన నలభై మంది సిఆర్పిఎఫ్ జవాన్ల కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 14 భారతీయులందరికీ ఒక బ్లాక్ డే ,దేశానికి రక్షగా సరిహద్దుల్లో తమ ప్రాణాలను దేశం కోసం కోల్పోయిన జవాన్లను స్మరించుకోవడం మన అందరి నైతిక బాధ్యత అని అన్నారు.నేటి యువత, అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఫిబ్రవరి 14 అంటే మన భారతీయులకు సంబంధంలేని వాలెంటైన్స్ డే ని ఘనంగా జరుపుకుంటూ సభ్య సమాజం తలదించుకునేలా చేస్తున్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను, మహనీయులను వారి జయంతి వర్ధంతిల రోజున వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రషీద్,ఉదారి సత్యనారాయణ యాదవ్, డాక్టర్ సుధాకర్,జంగాల శ్రీరామ్ యాదవ్, వెంకటరమణ,మహమ్మద్ సమీ,అబ్బు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## దుండిగల్ తాండలో మొబైల్ ఉమెన్స్ కాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఉచిత వైద్య శిబిరం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డులో గ్రాన్యువెల్ ఇండియా లిమిటెడ్ మరియు ఏఐజి హాస్పిటల్ వారిచే ఉచ్చిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు మరియు అవగాహనా కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు. కోట్ల రూపాయలు విలువ




చేసే టెక్నాలజీతో మహిళాలకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవగాహనా కల్పించి సమస్యలు ఉంటే అందుకు అయ్యో ఖర్చులు భరించడం చాలా గొప్ప నిర్ణయం అని గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్ వారికి స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి వారి బృందము పాల్గొని గ్రామంలో తిరిగి అవగాహనా కల్పించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఆరు నెలల్లో ఒకసారి ఈపరీక్షలు చేయించుకుని శిభిరానికి వచ్చిన మహిళలకు ఉద్దేశించి అవగాహన కల్పించారు. మేడ్చల్ జిల్లా పరిధిలోనీ ప్రతి వార్డు, గ్రామాల్లో గ్రానుల్స్ ఇండియా కంపెనీ తరుపున పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజ్ఞ చిగురుపాటి, బ్రిందాం స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల సికింద్రాబాద్ స్టేషన్ భవనం కూల్చివేత

- నిజాం కళాసంస్కృతికి నిలెవత్తు నిదర్శనం
- నూతన భవన నిర్మాణ పనులకు శ్రీకారం



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజా కలం ప్రతినిధి)

అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం. కొత్తగా నిర్మాణాలు చేస్తున్నారు. ప్రభుత్వాలు తమ మార్క్ తో పాటు ప్రజా సౌకర్యాలకు అనువుగా అనేక నిర్మాణాలు చేపట్టారు. చారిత్రాత్మక నగరాల్లో సికింద్రబాద్ ఒక్కటి, సికింద్రాబాద్ అంటేనే అందరి కళ్ల ముందు ఉండే రైల్వే స్టేషన్ ,కానీ ఇక పై ఆ భవన నమూన రూపం పూర్తిగా మారనుంది. కేంద్రం ప్రభుత్వం ఆధునీకరణ ఫనులు చేపట్టింది. అందుకోసం 720 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఇప్పటికే రైల్వే స్టేషన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పదో నెంబర్ ప్లాట్ ఫాం వైపు సుమారు 40 శాతం పనులు పూర్తి చేశారు. కాగా రైల్వే స్టేషన్ ముందు భాగం ఒకటో నెంబర్ ప్లాట్ ఫాం ముందు ఉన్న భవనంను తొలగించి నూత భవనాన్ని నిర్మించేందుకు పనులు శ్రీకారం చుట్టారు. దీనితో ఆ భవన నమూన ప్రయాణికలు మదిలో నిలిచిపోనుంది. నాటి కళాసంస్కృతికి చిహ్నంగా నిలిచిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలిందని స్థానికులు వెల్లడించారు. వందేళ్లకుపైగా చరిత్ర కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ను భవనం స్థానంలో అత్యంత హంగులతో కూడి ఆధునిక భవనాన్ని నిర్మించనున్నారు. 1874లో అప్పటి నిజాం పాలకుడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ను నిర్మించారు. ఇది 1916 వరకు నిజాం గ్యారెంటెడ్ స్టేట్ రైల్వే (ఎన్జీఎస్ఆర్)కు ప్రధాన కేంద్రంగా ఉండేది. కానీ, స్వాతంత్ర్యం అనంతరం 1951లో ఎన్జీఎస్ఆర్ను జాతీయం చేయడంతో భారతీయ రైల్వేలో సికింద్రాబాద్ స్టేషన్ భాగమైంది. దీంతో 1952లో ఈ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది.




# ప్రజా కలం వార్త కథనానికి స్పందన


ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
14 Feb 2025 - Page 12 }
https://epaper.prajakalam.com/clip/43178

ఈ ఫ్లెక్సీ కి ఎమ్మెల్సీ ఎన్నికల

కోడ్ వర్తించదా ?

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద అధికార పార్టీ నాయకుల ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీ
- తొలగించని మున్సిపల్ అధికారులు
- వారి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ఫ్లెక్సీ.

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 13 ప్రజా కలం ప్రతినిధి :

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ స్థానిక మున్సిపల్ అధికారులు ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఉన్న ఫ్లెక్సీని తొలగించకపోవడం పట్ల ప్రతిపక్ష పార్టీలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. అధికార పక్షానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు మరో న్యాయమా అంటూ వారు మున్సిపల్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు అన్ని రాజకీయ పార్టీల ఫ్లెక్సీలతో పాటు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాల్సిన విషయం అందరికీ తెలిసిందే. కానీ ఎల్లారెడ్డి లో మాత్రం అంతటా ఫ్లెక్సీలు తొలగించినప్పటికీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మాత్రం ఫ్లెక్సీ ని తొలగించకపోవడం శోచనీయం. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాల పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మ్రోగింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు మేల్కొని సదరు ఫ్లెక్సీని తొలగించి ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

## - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గల ఫ్లెక్సీ ల తొలగింపు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 14 ప్రజా కలం ప్రతినిధి : ప్రజా కలం దినపత్రిక లో గురువారం ప్రచురితమైన ఈ ఫ్లెక్సీ కి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వర్తించదా ? అనే కథనానికి అధికారులు స్పందించి శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ స్థానిక మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే, రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఉన్న ఫ్లెక్సీని తొలగించకపోవడం పట్ల ప్రతిపక్ష పార్టీలు విమర్శలు వ్యక్తం చేశాయి. అధికార పక్షానికి ఒక న్యాయం ప్రతిపక్షాలకు మరో న్యాయమా అంటూ వారు మున్సిపల్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాకలం వార్త కథనానికి స్పందించి సదరు ఫ్లెక్సీని తొలగించారు.




## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

మల్కాజిగిరి,ఫిబ్రవరి14(ప్రజా కలం ప్రతినిధి)

కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు అండగా ఉంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఈటల రాజేందర్ పరామర్శించారు. మృతులు రవి,మల్లారెడ్డి, శశికాంత్,సంతోష్ టీవీ ప్రసాద్ కుటుంబాలను నాచారంలో ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగ ఈటల రాజేందర్ మాట్లాడుతూ యాక్సిడెంట్ లో చనిపోయిన కుటుంబాలకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం,తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మృతి చెందిన కుటుంబ సభ్యులకు తగిన పరిహారం అందేవిధంగా కృషి చేస్తామన్నారు.వారికి అండగా ఉంటూ మా వంతు సహాయం కూడా చేస్తామని మృతుల కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఏనుగుల సుదర్శన్ రెడ్డి వై



సత్యనారాయణ,మర్రి మోహన్ రెడ్డి,రవి నాయక్ మల్లెల నరసింగ్ రావు,రాగిరి మోహన్ రెడ్డి రవీందర్ రెడ్డి, అనిత పద్మారెడ్డి,ప్రకాష్, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్,అభిషేక్ గౌడ్ అంజి,రాఘవేంద్ర రెడ్డి, రవికాంత్,ఉదయ్,అమర్, వరలక్ష్మి,బాలు తదితరులు పాల్గొన్నారు.

# మా స్కూటీలు ఎక్కడ?

## -ప్రశ్నించిన విద్యార్థులు
## -నిరుద్యోగ భృతి ఇవ్వండని డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజా కలం ప్రతినిధి)

చదువుకుంటున్న విద్యార్థిణిలు రోడ్డు ఎక్కే పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థిణిలకు స్కూటీ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. దీనితో విద్యార్థులు బోలేడు ఆశలు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఏడాది పాలన కూడా పూర్తి చేసుకుంది. కానీ విద్యార్థిణుల కు ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలెబెట్టుకోవాలని విద్యార్థులు పోస్టు కార్డు ఉద్యమాన్ని తెరమీదికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రియాంక గాంధీని టార్గెట్ చేశారు.అందులో భాగంగా తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేఖలు రాశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున లేఖ రాసి తమ ఆవేధనను వ్యక్తం చేశారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు గుర్తుకు రాలేదాని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు మూకుమ్మడిగా పోస్టు కార్డు



పై రాసి లేఖలను ఢిల్లీకి పోస్టు చేశారు. అంతే కాదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా 4,000 రూపాయల నిరుద్యోగ భృతి ఎప్పటి నుండి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# అక్కంపల్లి ఘటన పై ఆందోళన వద్దు

## : జలమండలి వివరణ
## నీటి నమూనాల సేకరణ,పరీక్షలు




హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజా కలం ప్రతినిధి)

నల్గొండ జిల్లాలోని పీఏ పల్లి మండలం పరిధిలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను వేసినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీనిపై జలమండలి స్పందించింది. రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను స్థానికులు గుర్తించి వివిధ ప్రభుత్వ విభాగాలకు సమాచారం అందించడంతో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసు, రెవెన్యూ, జలమండలి అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించారు.

నీటి నమూనాల సేకరణ,పరీక్ష

జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ వింగ్ (క్యూఏటీ) అధికారులతో పాటు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), థర్డ్ పార్టీ లూసిడ్ సంస్థ కోదండపూర్ నీటి శుద్ధి కేంద్రాలను పరిశీలించి నీటి నమూనాలను సేకరించారు. ప్రాథమికంగా ఎలాంటి అవశేషాలు గుర్తించలేదని తెలిపారు. ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి శు



ద్ధి చేసి సరఫరా చేస్తామని వివరించారు.

వారం రోజులు ప్రతి గంట గంటకు పరీక్షలు వచ్చే వారం రోజుల పాటు.. ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు.

నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం




క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.

నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ - 10500-2012) ప్రమాణాల్ని పాటిస్తూ.. శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు. ప్రజలెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు..

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com